

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 22 సెప్టెంబర్ 2025

పేజీలు 12




ఆధారాలతో "మేజర్ న్యూస్" వరుస కథనాలు

చలనం కోల్పోతున్న అధికారులు, పాలకులు

అవినీతి అక్రమాలపై ప్రజా, కుల సంఘాలు ఆందోళనకు సన్నద్ధం

# ఆందోళనలకు కసరత్తులు!

నిజాలను నిర్భయంగా ఆధారాలతో అన్ని వర్గాలకు తెలియజేసేలా వరుస కథనాలతో ఆయా ప్రాంతాల్లోని అవినీతి అక్రమాలను వెలికి తీసి ఉన్నతంగా అధికార పాలకులకు వివరిస్తున్న కొన్నింటిపై చలనం లేకపోవడాన్ని నిరసిస్తూ ప్రజా కుల సంఘాలు ఆందోళనకు సన్నద్ధమవుతున్నట్లు, ప్రణాళికలతో కసరత్తులు ప్రారంభించినట్లు "మేజర్ న్యూస్" కు పలువురు తెలియజేస్తున్నారు. అందులో భాగంగానే... అసాంఘిక శక్తుల నుండి నార్పలను విడిపిస్తామంటూ పిలుపుని స్తున్నారు. శింగనమల నియోజకవర్గం నార్పల మండలం, మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీభత్సంగా బెల్ట్ షాపులు నిర్వహణతో కూలీ పనులకు వెళ్లే రోజుకి 300 నుంచి 400 సంపాదించుకొని వచ్చిన డబ్బుతో తాగేందుకు మొత్తం తగలేస్తున్నారని వారి కుటుంబాలను చిద్రం చేసుకుంటున్నారు.

02

శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్

లాభాల్లో ఉన్న టూరిజం

## ప్రైవేటీకరణ వైపు మొగ్గు

05

కూటమి నాయకులు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

## స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఆ ఉద్యోగి కలెక్షన్ కింగ్

మినీ అంగన్వాడీల అప్ గ్రేడ్ పేరుతో వసూళ్లకు శ్రీకారం

ఒక్కో అంగన్వాడి నుంచి రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు డిమాండ్

మిగతా 4లో










### అమావాస్య సందర్భంగా
# మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపన వెలసిన మహాలక్ష్మి అమ్మ వారికి అమావాస్య సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచే కుంకుమార్చన, గోపూజ, గంగపూజ, విశేష పుష్పాలంకరణ, ప్రత్యేక, విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు.. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకునే మొక్కులు తీర్చుకున్నారు.

# ఆందోళనలకు కసరత్తులు!!

▸▸ మొదటి పేజీ తరువాయి



వరికుటి కాటమయ్య
ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

మండలాల హెడ్ క్వార్టర్ వైన్ షాపుల నుంచి బెల్టు షాపులకు యదేచ్ఛగా మద్యం సరఫరా, గ్రామాల్లో బెల్ట్ షాపులతో నలిగిపోతున్న అమాయక ప్రజలను కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తామని, ఇందులో ఎవరెవరికి వాటాలు ఉన్నాయో వాటిని కూడా బహిర్గతం చేస్తామని, నార్పల మండలాన్ని కొందరు నేతల ముసుగులో అధికారులను బానిసలుగా చేసుకొని అన్నింటా అవినీతి,అక్రమాలు దోపిడీపర్వానికి తెర లేపారని, గూగుడు దేవాలయంలో జరిగిన అవినీతిని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలను, గ్రామాల్లో అభివృద్ధి అంటూ రోడ్లు కాలువలు వేయకుండానే బిల్లులు చేసుకుంటున్న ఉదంతాలను కూడా ఒక్కొక్కటిగా తెరపైకి తెచ్చి నార్పల మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వరికుటి కాటమయ్య ఇప్పటికే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మహా ఉద్యమ కార్యంలో తమతో కలిసి వచ్చే ప్రజా, కుల సంఘాల నాయకులను ప్రజలను స్వచ్ఛందంగా భాగస్వాములను చేసుకొని జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సమస్యలను, జరుగుతున్న అవినీతి అక్రమాలను అధికారులకు, ముఖ్య పాలకుల దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## వాహనమిత్ర పథకానికి 234 అప్లికేషన్లు : ఎంపీడీఓ భాస్కర్



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని ఆటో, క్యాబ్ డ్రైవర్లుకు వాహనమిత్ర పథకం ద్వారా కూటమి ప్రభుత్వం రూ.15 వేలు ఆర్థికసహాయం అందజేస్తోందని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 13 సచివాలయాల పరిధిలో 234 మంది వాహనమిత్ర కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలియజేశారు.కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో అర్హులైన వారందరికి వాహనమిత్ర ద్వారా 15వేలు అందించనున్నట్లు తెలియజేశారు.

## గుంతకల్లులో "నషా ముక్త్ భారత్ ఫర్ 2047" కార్యక్రమం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నషా ముక్త్ భారత్ ఫర్ 2047" కార్యక్రమం స్థానిక పాత గుంతకల్లు బీసీ బాయ్స్ హాస్టల్లో "ఆ నలుగురు సేవా సమితి" ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు మంజుల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత చదువుతో వెలుగులు నింపాలి. వారి భవిష్యత్తు మెరుగుపడాలని, దేశ నిర్మాణంలో వారు కీలక పాత్ర పోషించాలి. యువశక్తి దేశానికి నిజమైన శక్తి. అందుకే గంజాయి, డ్రగ్స్, మద్యపానం, ధూమపానం వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి" అని పిలుపునిచ్చారు. యువత మన దేశం యొక్క కలలు, ఆశలు, భవిష్యత్తు. మీరు వ్యసనాల బంధనాల నుండి విముక్తి పొంది, విద్యా, విజ్ఞాన, విలువల మార్గంలో నడిస్తే భారత్ 2047 నాటికి నిజమైన సువర్ణ భారత్గా అవతరిస్తుంది. మీలో ప్రతి ఒక్కరూ మార్పుకు నాంది కావాలి" అని ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏపీ చక్రపాణి, కేశవ, సభ్యులు పురుషోత్తం, ఆటో వేణు, వి. మహేష్, లింగేశ్వర్, బాబు, శ్రీనివాస్, స్నేహ, అంజలి, అంజి, మారుతి రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాత సుంకర రమేష్‌కు జాతీయ అవార్డు

**ఢిల్లీలో ఘనంగా నీఫా ఆధ్వర్యంలో భారత మండపంలో అందజేత**

**రమేష్ కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రక్తదానంలో అత్యున్నత ప్రతిభను చాటిన ఆంధ్రప్రదేశ్ యువకుడు సుంకర రమేష్ కు జాతీయ అవార్డు దక్కింది. ఆదివారం ఢిల్లీలోని భారత్ మండపంలో కోఆర్డినేటర్ నిఫా వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రీత్ పాల్ సింగ్ పన్ను ,రష్యా ఆర్ట్స్ అండ్ కల్చరల్ ప్రతినిధి మంగళ్ దూబే, జపాన్ ఎడ్యుకేషనల్ ప్రతినిధి మయాసు టనక చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ అండ్ ఆక్టివిస్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యుడిగా, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడిగా సుంకర రమేష్ అనంతపురం జిల్లాలో విశేష సేవలందిస్తున్నారు. ప్రత్యేకించి రెడ్ క్రాస్ తరపున 2019 నుండి గణనీయమైన కృషి చేస్తున్నారు. రక్తం అవసరమైన, అత్యవసర రోగులకు మద్దతుగా స్వచ్ఛందంగా 54 సార్లు రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడటంలో తన అసాధారణ నిబద్ధతను ప్రదర్శించారు. ఆయన దాదాపు 18 రక్తదాన శిబిరాలను నిర్వహించి, 1,500 మందికి పైగా రక్తదానం చేయడానికి ప్రోత్సహించారు. ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు యువతకు అవసరమయ్యే అనేక శిక్షణలు ఉచితంగా అందిస్తున్నారు. రమేష్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ప్రత్యేకంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరిస్తున్నారు. అనంతపురం అర్బన్ సహకార బ్యాంక్ డైరెక్టర్ గా రెండోసారి కొనసాగుతున్నారు. రాయల్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గతంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. సుంకర రమేష్ సేవలకు జాతీయ అవార్డు దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ఆలూరు సాంబశివ రెడ్డి కి ఘన సన్మానం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వైసిపి నాయకులు వైసిపి పార్టీ స్టేట్ అడ్మిన్ ఆలూరు సాంబ శివారెడ్డిని ఘనంగా సన్మానించారు.వైసిపి సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో సాంబశివారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.వైసిపి అడ్మిన్ హెడ్ గా నియమితులైన ఆయనకు ఫ్లవర్ బొకేలు అందించి శాలువాలతో సన్మానించి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.సాంబశివారెడ్డి మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, వీరాంజనేయులు, ఎన్వీ నారా యణ,శివపురం తిరుపతయ్య, సర్పంచ్ నాగన్న, శ్రీనివాసులు నాయక్, అప్పేచెర్ల అబ్దుల్లా, ఆచారి, దుద్దెకుంట భాస్కర్ రెడ్డి,కొప్పెర్ల నాగవర్ధన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,యం.నవీన్ కుమార్ ,జెల్లి చంద్రమౌళి యాదవ్,గొల్ల రాము,గాజుల మహబూబ్ బాషా,సాయి రాయల్ ,మనోజ్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## అడిగుప్ప రైతులపై ఎలుగు బంటి దాడి



గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలంలోని అడిగుప్ప గ్రామానికి చెందిన ఇద్దరూ రైతులు చంద్ర, రామాంజనేయులు వ్యక్తులు పొలం పనులు చేసుకుంటుండగా వారిపై ఎలుగుబంటి దాడి చేసి గాయపరిచింది.వెంటనే స్థానికులు గమనించి క్షతగాత్రులను వెంటనే రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నారు.

## పాత బస్టాండ్ దగ్గర కల్వర్టు పనులు పూర్తి చేసి, రోడ్డు వేయించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**విశాలమైన రోడ్లతో సుందరంగా మారిన కళ్యాణదుర్గం మున్సిపాలిటీ**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాత బస్టాండ్ దగ్గర ఉన్న కల్వర్టు పని పూర్తి చేసి రోడ్డు కూడా వేయడం జరిగినది. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం కల్వర్టు పని పూర్తి చేయడం జరిగినది. గతంలో కళ్యాణదుర్గం ప్రాంతంలో వర్షం వస్తే అనేక ఇబ్బందులకు ప్రజలు గురయ్యేవారు, స్థానికులు ఎమ్మెల్యే కి ఈ సమస్య గురించి వివరించగానే వెంటనే స్పందించి కల్వర్టు పనులు పూర్తి చేయడం జరిగినది. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యేవారు పాత బస్టాండ్ దగ్గర ఉన్న కల్వర్టు పని పూర్తి చేసి రోడ్డు నిర్మించడం వల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్నాయని మున్సిపాలిటీ ప్రజలందరూ కూడా సురేంద్రబాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి దశలోకి వెళుతుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఓం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నమః

**మహా అమావాస్యపర్వ దినాన ప్రత్యేక పూజత్సవాలు**

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆదివారం మహా అమావాస్య సంధర్భంగా ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామం నందు వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల కు పాలాభిషేకం, పంచామృత అభిషేకం అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము" నిర్వహించడమైనది. భక్తులు స్వామివారి అభిషేకం మరియు హెూమము నందు పాల్గొని దైవ కృప కు పాత్రులు అయినట్లు ఆలయ నిర్వహణ అధికారి బాబు తెలిపారు.

## నేటి నుండి శరన్నవరాత్రులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గంలోని అమ్మవారి ఆలయాల్లో నేటి నుండి శరన్నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. అందులో భాగం గానే నేసేపేటలో వెలిసిన శ్రీ చౌడేశ్వరీదేవి దేవాలయంలో నేటి (సోమవారం) నుండి విజయదశమి వరకు అమ్మవారిని వివిధ ఆకృత్తులో అలంకరించి ప్రతి రోజు పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించను న్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రత్యేక పూజలు చేయదలచిన వారు దేవాలయ కమిటీకి రూ.200లు చెల్లించి రసీదు పొందాలని తెలిపారు. అలాంటి వారికి నారికేళం తో పాటు ప్రసాదాలు అందజేయబడునని తెలిపారు. కావున భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మ వారి కృపను పొందాలని కోరారు. కాగా ఆదివారం అమావాస్యను పురస్కరిం చుకుని శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి ఆర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా గుంతలను పూడ్చిన ఎస్ఐ లోకేష్ కుమార్



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అండేపల్లి గ్రామం వద్ద ప్రధాన రహదారిలో గత కొద్దిరోజులుగా భారీగా గుంతలు పడి, ఈ రహదారిలో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతుండేవి. ఈ గుంతలను గమనించిన స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ ఆదివారం తమ సిబ్బందితో కలిసి ఈ రహదారిలో గుంతలను కంకర మట్టితో కప్పించారు. ఆ రహదారిలో ఈ చిన్న గుంతలను పూడ్చడం వలన కొద్దిగా రోడ్డు ప్రమాదాల నుంచి బయటపడవచ్చు. ఈ విధంగా సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ చేసిన మంచి పనులకు ఈ రహదారిలో ప్రయాణించే ప్రయాణికులు ఎస్సై లోకేష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాహనాల బహిరంగ వేలాన్ని సద్వినియోగం చేసుకోండి.

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఈనెల 26వ తేదీన జిల్లా ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడి సీజ్ చేసిన వాహనాల బహిరంగ వేలం నిర్వహిస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు ఆధార్ కార్డు జిరాక్స్, వేలం నగదును వెంట తీసుకురావాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్ సూచించారు.

## స్కూలుకు పదివేల రూపాయలు విరాళం ఇచ్చిన సి నాగరాజు, తిమ్మక్క

### బడి రుణం తీర్చుకుందాం - పాల్వాయి హెడ్మాస్టర్ వెంకటేష్

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదివేల రూపాయలు విలువగల ఐరన్ బీరువాను సి నాగరాజు, తిమ్మక్క స్కూలుకు కానుకగా ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన సి నాగరాజు ఆ స్కూల్లో పూర్వ విద్యార్థిగా చదివారు, స్కూల్లో ఉన్న రికార్డులను భద్రపరచుకోవడానికి తన వంతు సహాయంగా సి నాగరాజు, తిమ్మక్క దంపతులు స్కూల్లో ఉన్న రికార్డ్స్ పత్రాలను భద్రపరచుకోవడానికి పాఠశాలకు ఈ దంపతులు సహాయంగా 10000 రూపాయలు విలువగల బీరువాను స్కూల్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు అనంతనేని వెంకటేష్, సర్పంచ్ నాగరత్నమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ హనుమంతరాయుడు, డీలర్ ఓబన్న వీరి సమక్షంలో స్కూల్ యాజమాన్యానికి ఐరన్ బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ అనంతనేని వెంకటేశులు మాట్లాడుతూ బడి రుణం తీర్చుకోవడానికి పూర్వ విద్యార్థి సి నాగరాజు ప్రభుత్వ పాఠశాలలో రికార్డులను



భద్రపరచుకోవడానికి పదివేల రూపాయలు విలువ చేసే బీరువాను అందజేశారన్నారు. ప్రతి పూర్వ విద్యార్థులు బడి రుణం తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో నుండే స్కూలును అభివృద్ధి చేసుకోవడానికి అందరం సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సి నాగరాజు, తిమ్మక్క దంపతులకు స్కూల్ యాజమాన్యం, స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పాతన్న, సురేష్, గోవిందు, హనుమంత రాయుడు గురుమూర్తి, లక్ష్మన్న, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోలేరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు.. అన్నదానం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని యర్రగుంట కోటయ్య క్యాంపు దగ్గర గల శ్రీ పోలేరమ్మ దేవాలయం నందు అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం కలవకల్లు నరసింహారావు తండ్రి కలవకల్లు రామయ్య ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు వీరి కుటుంబానికి శ్రీ పోలేరమ్మ వారి కృప ఎల్లవేళలా అండగా ఉంటూ ఆయురారోగ్య ఐశ్వర సకల సంపద చేరుకోవాలని ఆలయ కమిటీ వారు తెలిపారు.

## సమాజ మార్పుకు విలువల బడులు ఎంతో అవసరం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజయం సాధించిన పిల్లలకు, అలాగే నూతనంగా ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్లకు "అభినందన సభ" సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులైన లెనిన్ బాబు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ పిడి మరియు ఎస్ ఎస్ ఏ పీఓ శైలజ విచ్చేసి విజేతలకు అభినందనలు తెలియజేస్తూ పిల్లల భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, చిన్న వయసు నుంచే నైతిక విలువలు నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులదేనని విద్యార్థులను మంచి మార్గంలో నడిపించడంలో విలువలబడి పాత్ర అమోఘమైనదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో నిరుత్సాహ పడకుండా ముందడుగు వేయాలని, విజయం సాధించాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ మురళీధర్ రావు, కుందుర్పి మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి, రచయిత్రి రమాదేవి పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ అభినందన సభకు విలువలబడి ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలు ప్రారంభం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సెపక్ తక్రా రెండు రోజుల రాష్ట్రస్థాయి పోటీలు స్థానిక ఉరవకొండ జిల్లా పరిషత్ ఉన్నత (సెంట్రల్) పాఠశాల వేదికగా ఆదివారం లాం ఛనంగా ప్రారంభమ య్యాయి. సెపక్ తక్రా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సెంట్రల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి అధ్యక్షత వహించగా, జిల్లా క్రీడా శాఖ అధికారిని మంజుల జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఎంఈఓ హెచ్ ఈశ్వరప్ప, సెపక్ తక్రా జిల్లా సంఘం చైర్మన్ సప్తగిరి మల్లికార్జున, ప్రెసిడెంట్ షాహిన్, ఎస్.కె రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి రవీంద్ర, లయన్స్ క్లబ్ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, గణేష్ బాబు, అనంత జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు నాగరాజు, సత్య సాయి జిల్లా స్కూల్ గేమ్స్ మాజీ కార్యదర్శి డి. మురార్జీ యాదవ్ క్రీడాకారులు నిర్వహించిన మార్చి ఫాస్ట్ గౌరవ వందనాన్ని స్వీకరిం చారు. అనంతరం క్రీడాజ్యోతి వెలిగించి రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి ప్రసాద్, పుల్లా రాఘవేంద్ర, కె. నాగరాజు, పి. ప్రభాకర్, మంజునాథ్, జనార్దన్, శివకుమార్, రాయుడు, కృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

### కళాశాల ప్రిన్సిపల్ అశ్రఫ్ అలీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న ముష్టూర్ సమీపాన ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 25 న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ అశ్రఫ్ అలీ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో ఏపీఎస్ ఎస్ డి సి సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అష్రఫ్ అలీ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.వి ప్రతాప్ రెడ్డి ఆదివారం తెలిపారు. ప్రముఖ ఎం ఎన్ సి కంపెనీలు వస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ చదివిన అభ్యర్థులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగం సాధించిన అభ్యర్థులు బెంగళూరు, పెనుగొండ, అనంతపురం ప్రాంతాలలో పనిచేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. వివరాలకు ఏపీఎస్ ఎస్ డి సి కోఆర్డినేటర్ టి. జయలక్ష్మి, ఏపీఎస్ ఎస్డీసీ స్పోక్ అనిల్ ను సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7013800115, 6304426349 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## శిర్పి కొట్టాల గ్రామంలో 50% సబ్సిడీతో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శీర్పి కొట్టాల గ్రామంలో ఇన్ఫిన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని వంద మంది మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణతో పాటు 50శాతం సబ్సిడీతో వంద కుట్టు మెషిన్లు పంపిణీ చేయడం జరిగినది. బెళుగుప్ప మండలంలో ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టి ఇప్పటికి మూడు వేల మందికి మెషిన్లు పంపిణీ చేసి శిక్షణ ఇవ్వడం జరిగినది.స్వయం ఉపాధి కల్పించడమే ఐ.సి.ఎఫ్ సంస్థ ముఖ్య ఉద్దేశమని సంస్థ చైర్మన్ విజయ్ కిషోర్ అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా కిషోర్ చౌదరి అన్నారు. సంస్థ జిలా కోఆర్డినేటర్ సరస్వతి మాట్లాడుతూ ఇంత మంది మహిళకు మెషిన్లు సబ్సిడీ ధరకు ఇస్తూ వారికి ఉపాధి కల్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రాజశేఖర్ చౌదరి, చల్లాకిషోర్ చౌదరి, ఐ.సీ.ఎఫ్. సంస్థ చైర్మన్ విజయ్ కిషోర్, డైరెక్టర్ వన్నూరు స్వామి, ఐ.సి.ఎఫ్. ప్రతినిధి సరస్వతి, ట్రైనర్ ప్రమీల, గ్రామ నాయకులు సునీల్, పెద్ద ఎర్రిస్వామి, చల్లా కిరణ్, నరసింహులు, రెవెటి జయరాములు, రాశినేని చిన్న నరసన్న, సరిగోపుల ఉమాపతి నాయుడు, తదితరులు పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.

## అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో దాడులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ నేరాలకు సంబంధించి కంబదూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆదివారం దాడులు జరుపగా కంబదూర్ గ్రామానికి చెందిన నగేష్ అనే వ్యక్తి దగ్గర 17 కర్ణాటక టెట్రా ప్యాకెట్స్ స్వాధీనము చేసుకొని వారిని అరెస్ట్ చేసి మరియు సెట్టూరు మండలం పెద్దచెడు గ్రామానికి చెందిన ఈరన్న అనే వ్యక్తి దగ్గర 30 కర్ణాటక టెట్రా ప్యాకెట్స్ స్వాధీనము చేసుకొని పై ఇద్దరి వ్యక్తుల మీద కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్, ఎస్ ఐ నరేష్, డి టి ఎఫ్ ఎస్ ఐ రాజేంద్ర ప్రసాద్, సీఐ సునీల్ కుమార్ కంబదూర్, ఎస్ ఐ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప గ్రామంలోనీ కన్యకా పరమేశ్వర దేవాలయంలో, బెలుగుప్ప తాండ లక్ష్మి ఆలయంలో, బూదిగుమ్మ పద్మావతి ఆలయంలో సోమవారం నుంచి బుధవారం వరకు పూజా కార్యక్రమములు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. శరన్నవరాత్రులు 22వ తేదీ నుండి మొదలు 1-10-2025వ తేదీ దశమి వరకు అమ్మవారికి రోజు ఒక్క అలంకరణతో దుర్గామాత పూజలు అందుకుంటారని, అలంకరణ వివరాలు 22వ తేదీ శ్రీ బాల త్రిపుర సుందరి దేవి, 23వ తేదీ శ్రీ గాయత్రీ దేవి, 24వ తేదీ శ్రీ అన్నపూర్ణ దేవి, 25వ తేదీ శ్రీ లలితా త్రిపుర సుందరిదేవి, 26వ తేదీ శ్రీ మహా చండీ దేవి, 27వ తేదీ శ్రీ మహాలక్ష్మి దేవి, 28వ తేదీ శ్రీ సరస్వతి దేవి,29వ తేదీ శ్రీ దుర్గా దేవి, 30వ శ్రీ మహిషాసుర మర్దిని దేవి, 1వ తేదీ శ్రీ రాజేశ్వరి దేవి అలంకరణతో పూజా కార్యక్రమం ఉంటాయని పురోహితులు తెలిపారు. కావున పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎస్వి కళాశాలలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై ముగిసిన శిక్షణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని యస్వీ డిగ్రీ, పిజి కళాశాల లో ఏపీఎస్ఐపి , మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ నాంది ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో తృతీయ సంవత్సరం విద్యార్థినీలకు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై శిక్షణా కార్యక్రమాలు గత ఆరు రోజులుగా నిర్వహించారు. శనివారం ముగింపు కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాన్ని పొందడంలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అనేవి కీలక పాత్ర పోషిస్తాయని కావున ప్రతి విద్యార్థి ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పెంపొందించుకోవాలని శిక్షణ పొందిన విద్యార్థినిలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం ఏపీఎస్ఐపి డి ఎం ఎం రాజగోపాల్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని తెలియపరిచారు.అనంతరం శిక్షణా కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ.వి.ప్రసాద్ ఏవో.ఏ.శ్రీనాథ్, ప్లేస్మెంట్ అధికారి యస్.సాయి రామ్ , మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ నాంది ఫౌండేషన్ శిక్షణ అధికారులు వై.శ్రీనివాసరావు ,వై.హరికుమార్ అధ్యాపకులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## కంబదూరు సి అండ్ ఐ జి మిషన్ చర్చి నూతన సంఘ పెద్దలు ఎన్నిక



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని సి అండ్ ఐ జి చర్చ్ నూతన సంఘ పెద్దలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంలో ఎన్నికైన సంఘ పెద్దలకు టిడిపి నాయకులు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికైన సంఘ పెద్దలు సెక్రటరీగా ఏసురత్నం, జాయింట్ సెక్రెటరీ గా ఎస్ ఆంటోని, ట్రెజరర్ గా బి ఎం దేవకుమార్, అలాగే టీ తేజ జాయింట్ ట్రెజరర్లుగా బి. డేవిడ్, కే.మత్తయ్య జోగి హనోకు అందరి సమక్షంలో తీర్మానించుకొని వీరిని చర్చి సంఘ పెద్దలు గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారుతి ప్రసాద్, మీసాల రామాంజనేయులు, సి మల్లికార్జున, డీలర్ డి యుగంధర్, డీలర్ కే రవి, డీలర్ విజయ్ కుమార్ కె డీలర్ పేరూరు మల్లేష్, డీలర్ వన్నూరు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులచే చీనీ చెట్లు నరికివేత




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని విరుపా పల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల పెంచిన చీనీ చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శివ, రైతు బోయ హరికృష్ణ తెలిపిన వివరాలు మేరకు ఐదు సంవత్సరాల క్రితం తనకున్న 4.50 ఎకరాలలో చీనీ పంటను సాగు చేశారని. ఐదు సంవత్సరాల పాటు చీని చెట్లను పెంచుకుంటూ, ప్రస్తుతం ఆ చీనీ చెట్ల మధ్యలో అంతర పంటగా వేరుశనగ పంటను కూడా సాగు చేయడం జరిగిందన్నారు. అయితే అందులో 75 చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికేయడం జరిగిందని తెలిపారు. రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ తెలిపారు.




# స్త్రీ శిశు సంక్షేమశాఖలో
# ఆ ఉద్యోగి కలెక్షన్ కింగ్

- మినీ అంగన్వాడీల అప్ గ్రేడ్ పేరుతో వసూళ్లకు శ్రీకారం
- ఒక్కో అంగన్వాడి నుంచి రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు డిమాండ్
- 548 సెంటర్ల నుంచి మూడు కోట్లకు పైగా వసూళ్లకు రంగం సిద్ధం
- అవినీతిలో కేరాఫ్‌గా నిలుస్తున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్:**

హలో ఏంపా.. బాగున్నావా... నేను.. పలాన వ్యక్తిని... మీ భార్య మినీ అంగన్వాడీలో పనిచేస్తుందట గదా... ఇప్పుడు పెద్ద అంగన్వాడి చేయడం వల్ల మీ భార్యకి పదోన్నతి వస్తుందని సార్ చెప్పాడు... సార్ ఎవరు... ఐసిడిఎస్ లో పనిచేస్తున్న సారు... అవునా .. అంతా సార్ చెప్పాడు.. పదోన్నతి త్వరగా కావాలంటే... ముందుగానే ఫైల్ పెట్టాలట... అది ఒక పెద్దతంగమే నట.. మీ భార్యకి పదోన్నతితోపాటు జీతం కూడా బాగా పెరుగుతుందని చెప్పాడు.. ఇదంతా త్వరగా జరగాలంటే కొంత ఖర్చు అవుతుందట... రూ.లక్ష ఇచ్చుకుంటే మీ పని సులువుగా అయిపోతుంది... అబ్బో అంత లెక్కా... కనీసం రూ.50,000 ఇచ్చుకో చెప్తాను అంటూ ఆ ఉద్యోగి ద్వారా ఓ మధ్యవర్తి అంగన్వాడి ఆయా భర్తతో మాట్లాడిన తీరిది.

ఇది సత్య సాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో నిత్యం జరిగే అవినీతి కంపు. ఇక్కడ ఆ ఉద్యోగే మోనార్క్, ఇక్కడ ఏ పనికి కూడా చేయి తడపందే ఫైల్ కదలదు. ఇతనికి ఎవరైనా అడ్డు చెబితే లేదా ఎదురు తిరిగినా సస్పెండు లేదా మరో ప్రాంతానికి బదిలీ కావాల్సిందే. ఇటీవల కొందరు పాత్రికేయులు ఈ విషయాన్నీ ప్రశ్నించగా తమాషాగా అలా చేస్తుంటానే తప్ప నాలో మరో ఆలోచన లేదంటూ వారితో పేర్కొనడం విశేషం.

**అప్ గ్రేడ్ పేరుతో వసూళ్లకు శ్రీకారం..**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు మునుపు మినీ అంగన్వాడీలను అప్గ్రేడ్ చేస్తూ మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చింది. హామీ మేరకు సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 548 మినీ అంగన్వాడీలను, అప్గ్రేడ్ చేస్తూ జీవో జారీ చేసింది. ఈ జీవో సత్యసాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ లో పనిచేస్తున్న కొందరి అధికారులకు, వాటి స్థానంలో నూతనంగా నియమితులయ్యే ఆయాల ఎంపికలో కొందరు రాజకీయ నాయకులకు కల్పతరువుగా మారిందని చెప్పవచ్చు. జిల్లా ఐసిడిఎస్ లో పనిచేస్తున్న ఓ ఉద్యోగి తమ చేతికి తమ చేతికి మట్టి అంటకుండా కొందరి మధ్యవర్తుల ను ఏర్పాటు చేసుకొని పదోన్నతి పై వెళ్లే ఆయాలనుంచి అక్రమ వసూళ్లకు శ్రీకారం చుట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ శాఖలో ఉన్నతాధికారిని అండదండలు పుష్కలంగా ఉండడంతో ఆ ఉద్యోగి ఒక్కో ప్రాంతానికి ఒక్కో మధ్యవర్తిని ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఒక్కో ఆయా నుంచి రూ.50వేల నుంచి రూ..లక్ష వరకు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన రూ.3 కోట్లపైగా వసూళ్లకు రంగం సిద్ధం చేసుకోగా విషయాన్నీ తెలుసుకున్న ఓ మంత్రి కార్యాలయం సీరియస్ గా పరిగణి ంచి వార్నింగ్ ఇవ్వడంతో ప్రస్తుతానికి వసూళ్ల పర్వాన్ని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది.


**ఆ కలెక్షన్ కింగ్ కు అండగా ఉన్నతాధికారిణి?...**

ఒకే సామాజిక వర్గానికి చెందిన ఆ కలెక్షన్ కింగ్ (ఆ ఉద్యోగి) , బయట ప్రాంతానికి చెందిన మరో వ్యక్తి ఏకమై శిశు సంక్షేమ శాఖనే భ్రష్టు పట్టిస్తున్నారన్న విమర్శలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినిపిస్తుండడం చూస్తుంటే ఇక్కడ ఏ స్థాయిలో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయో చెప్పకనే తెలుస్తోంది. ఆ ఉద్యోగి జిల్లా వ్యాప్తంగా విజిట్ పేరిట వాహనం సౌకర్యం కల్పించాలనీ క్లస్టర్లను డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది. ఆ ఉద్యోగి స్వయంగా ఒక్కో క్లస్టర్ నుంచి రూ.4000 చొప్పున 13 క్లస్టర్ల ద్వారా రూ. 56000 వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**ఆయా పోస్టుల కోసం ఇప్పటికే ప్రజా ప్రతినిధుల వద్ద పైరవీలు....**

అప్ గ్రేడ్ పేరుతో ఆ శాఖ అధికారులు సిబ్బంది ఒకవైపు దోచుకోవడానికి ప్రయత్నిస్తుంటే... మరోవైపు అప్గ్రేడ్ స్థానంలో భర్తీ కానున్న ఆయా పోస్టులను ఎలాగైనా దక్కించుకోవడానికి కొందరు రాజకీయ నాయకులు పడరాని పాట్లు పడుతున్నారు. కొందరు తమ కుటుంబ సభ్యులకు ఎలాగైనా ఆయా పోస్టు దగ్గించుకోవాలని ప్రయత్నిస్తుంటే మరి కొందరు ప్రజా ప్రతినిధుల ద్వారా పోస్టులు దక్కించుకొని వాటిని అమ్ముకోవడం ద్వారా సొమ్ము చేసుకోవడానికి ఇప్పటి నుంచే ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

వచ్చే సంచికలో వన్ స్టాప్ సెంటర్లో భారీ ఎత్తున డబ్బులు దండుకొని అక్రమ నియామకాలు, నాసిరకం ఫర్నిచర్ ఏర్పాటుపై మరో కథనం.




# నిర్లక్ష్యపు వైద్యం..

- 20 తేదీన గైనిక్ వార్డులో వైద్యం అందించకుండా దుర్భాషలాడుతున్నారని ట్రాన్స్ జెండర్ల నిరసన

- ప్రసవం కోసం వస్తే పొట్టన పెట్టుకుంటున్నారు
- 18వ తేదీ ఓ చిన్నారి .. బాలింత మృతి,
- 19న బాలింత (17 ఏళ్ల) మృతి
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- చోద్యం చూస్తున్న వైనం

**అనంతపురం, మేజర్ న్యూస్**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న గైనిక్ వార్డు ప్రస్తుతం మృత్యువుకు ముఖ ద్వారం గా మారింది. విషయాన్ని బయటికి రానివ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా వారి కుటుంబ సభ్యులను బెదిరించి ఎప్పటికప్పుడు వారిని వారి ఇళ్లకు పంపిస్తున్నారు. వరుసగా మూడు ఘటనలు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న గైనిక్ విభాగంలో చోటు చేసుకున్న ఉన్నతాధికారులు కళ్ళు మూసుకుని వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అత్యంత దౌర్భాగ్యమైన తంతు ను ఒకసారి పరిశీలిస్తే...

ఈనెల 18వ తేదీన చిలమత్తూరు మండలంలోని సనగానపల్లి కి చెందిన 17 ఏళ్ల గంగోత్రి ప్రసవం కోసం వచ్చింది. ఆమెకు రక్తం తక్కువగా ఉండడంతో రక్తం ఎక్కించేందుకు చర్యలు చేపట్టారు. ఎక్కించిన రక్తం రియాక్షన్ కావడంతో అధిక రక్తస్రావం జరిగి ఆమెను అత్యవసర వైద్య విభాగానికి తరలించగా మృతి చెందింది. కనీస అవగాహన లేకుండా వ్యవహరించడం పై ఆమె మృతి చెందిందని తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

19వ తేదీ మడకశిర నియోజకవర్గంలోని ఆమిద్యాల గొంది గ్రామానికి చెందిన అమృత కవల పిల్లలను ప్రసవించింది. ఆమె చిన్నారులను ప్రసవించిన గంటకే ఓ చిన్నారి మృతిచెందగా, చిన్నారి తో పాటు తల్లి కూడా మృతి చెందింది. ఆమెను కూడా అత్యవసర వైద్య విభాగానికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆమెకు కూడా అధిక రక్తస్రావం జరిగే మృతి చెందినట్లు దీనికి వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నా యి.

20వ తేదీన ఉదయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ విభాగంలో వైద్య సిబ్బంది వైద్యం అందించకుండా సెల్ఫోన్ చూసుకుంటూ వచ్చిన రోగులను చెప్పలేని భాషలో తిడుతూ వారి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ట్రాన్స్ జెండర్లు నిరసనకు దిగారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ విభాగంలో పనిచేసే పిజి వైద్యులతో సహా అక్కడి నర్సింగ్ సిబ్బంది ఇతర సిబ్బంది వచ్చిన రోగుల పట్ల దౌర్భాగ్యమైన భాషతో మాట్లాడుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారు విషయాన్ని బయటకి తెలియజేస్తారని సాకుతో బయటి వ్యక్తులు గైనిక్ విభాగంలోనికి రాకూడదని తప్పుడు వ్యవహారం చేస్తున్నామని ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి తామే నిదర్శనం అంటూ వారు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొన్న దరిద్రమైన పరిస్థితికి ఉన్నతాధికారులు మౌనంగా ఉండడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని దౌర్భాగ్యమైన పరిస్థితిపై కొందరు జిల్లా కలెక్టర్ ను సంప్రదించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులపై ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతు న్నారు. వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఆసుపత్రిని భ్రష్టు పట్టిస్తున్నారు అంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న తంతుపై విమర్శలతో పాటు అధికార యంత్రాంగం నిర్లక్ష్యం తోడవడంతో పరిస్థితి మరింత దిగజారిపోయింది.

**నిర్లక్ష్యపు వైద్యం..**

గైనిక్ విభాగంలో ప్రధానంగా విధులు నిర్వహిస్తున్న ఉన్నత వైద్యాధికారులు వ్యవహారం మొత్తం కిందిస్థాయి వైద్యులపై వదిలివేయడంతో వారికి వైద్యం చేయడం తెలియక బాలింతలు గర్భవతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సిజేరియన్ చేసిన తర్వాత వారికి కుట్లు వేసే క్రమంలో కనీస వైద్య సేవలను కూడా అందించకుండా వ్యవహరిస్తున్నారని విమర్శలున్నాయి. అదేవిధంగా లోపలి వైపు గాయం ఉన్న వాటిని పట్టించుకోకుండా కుట్లు వేస్తున్నారని దీంతో లోపలి భాగంలో ఇన్ఫెక్షన్ కారణంగా తరచూ ఆసుపత్రి పాలవుతున్నారని మండిపడుతున్నారు. వారు చేస్తున్న దౌర్భాగ్యమైన వైద్యానికి తరచూ ఇతర ఇన్ఫెక్షన్ల వ్యాధులు సోకి ఇబ్బందులు పడుతున్న కనీస చర్యలు కూడా తీసుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎందుకీ నిర్లక్ష్యం..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల కాలంలో దొంగతనాలు నిర్లక్ష్యమైన వైద్యం వైద్యులకు వైద్య సిబ్బందికి జబ్బుగా మారిపోయింది. ఉన్నతాధికారులు తమ ఏసీ గదులను ప్రత్యేకంగా నిర్మించుకున్న గదులను వదిలి రాకపోవడం కనీసం ఒక వార్డును కూడా పరిశీలించకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి పరిధిలో జరుగుతున్న ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి నిదర్శనంగా మారుతున్న అనేక కారణాలను ఆధారంగా చేసుకుని ఇప్పటికైనా ఆయా వార్డులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# లాభాల్లో ఉన్న టూరిజం ప్రైవేటీకరణ వైపు మొగ్గు







## కూటమి నాయకులు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

**యునెస్కో గుర్తింపునకు టూరిజం అభివృద్ధి ఎంతో ముఖ్యం...**

**రాష్ట్రస్థాయి అధికారి ప్రైవేటీకరణ పై ప్రత్యేక దృష్టి....**

**లేపాక్షి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టూరిజంను పెంచి రాష్ట్రానికి ఆదాయం తీసుకురావాలని చూస్తుంది అయినప్పటికీ ఆ శాఖలో రాష్ట్రస్థాయి అధికారి టూరిజంను ప్రైవేటీకరణ చేసి నిర్వీర్యం చేయాలని కంకణం కట్టుకున్నారు దీనికి ఉదాహరణగా రాష్ట్రవ్యాప్తంగా 45 ఏపీ టూరిజం హోటల్లు, గెస్ట్ హౌస్ లు, బార్ అండ్ రెస్టారెంట్లు ఉండగా లాభాల్లో ఉన్న 22 టూరిజం యూనిట్లను ప్రైవేటీకరణ కోసం జీవోను విడుదల చేశారు సెప్టెంబర్ 15 వరకు టెండర్లను పిలిచారు ఈ టెండర్లలో ఎవరు పాల్గొనక పోవడంతో మరోసారి ఆ టెండర్ ను అక్టోబర్ 05 వరకు పొడిగిస్తున్నట్లు తెలుస్తోంది దాదాపు ఇప్పుడు టెండర్లకు పిలిచిన 22 యూనిట్లలో ప్రతినెల రూ.1,50,000 నుంచి రూ.2,50,000 వరకు లాభాలు సమకూరుస్తుంది అయినప్పటికీ ఇలా అధికారులు ఎందుకు ప్రైవేటీకరణ పై ముగ్గు చూపుతున్నారు తెలియడం లేదు, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఒకటి, వెస్ట్ గోదావరి లో ఒకటి, విశాఖపట్నం ఒకటి, శ్రీకాకుళం లో ఒకటి, ఎన్టీఆర్ జిల్లాలో రెండు, బాపట్ల ఒకటి, పల్నాడు మూడు, నెల్లూరు ఒకటి, తిరుపతి ఒకటి, కడప నాలుగు, కర్నూలు ఒకటి, ఓర్వకల్ ఒకటి, మహానంది ఒకటి, అహోబిలం , లేపాక్షి ఒకటి, శ్రీశైలం ఒకటి ఈ యూనిట్లను ప్రైవేట్ పరులకు దారాదత్తం చేయాలని చూస్తున్నారు,ఆ శాఖలోని ఒక రాష్ట్ర స్థాయి అధికారి తమ బంధువులకు ఈ టూరిజం కోట్ల ఆస్తులను 32 సంవత్సరాలు కట్టపెట్టాలని చూస్తున్నారు, ఉదాహరణకు కోడికొండ చెక్ పోస్ట్ వద్ద ఉన్న రెస్టారెంట్ ను 14.5 ఎకరాల స్థలంను లీజుకి ఇచ్చారు ఇలా రాష్ట్రవ్యాప్తంగా నడవని యూనిట్లను లీజుకి ఇవ్వడం జరిగింది దాదాపు వాటి బకాయిలే రూ.60 కోట్ల వరకు రావాల్సి ఉంది టూరిజం శాఖ వాటిపై దృష్టి పెట్టకుండా మరల మరో 22 టూ రిజం యూనిట్లను ప్రైవేటీపరులకు దారా దత్తం చేసేందుకు చూస్తున్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నాయకులు దీనిపై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, రాష్ట్ర ప్రభుత్వమైతే టూరిజంను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్ అంటే టూరిజం ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని చూస్తుంది అయినప్పటికీ ఇలా రాష్ట్రస్థాయి అధికా రులు ప్రైవేటీకరణ చేసేందుకు వెళుతుంటే అభివృద్ధి ఎలా అని ప్రజల చర్చించుకుంటున్నారు, ప్రతి రోజు నల్ల రిబన్లను కట్టుకొని నిరసన తెలుపు తువున్న ఉద్యోగస్తులు,ముఖ్యంగా లేపాక్షి కి యునెస్కో గుర్తింపు రావాలని నాయకులు లేపాక్షిని మరింత అభివృద్ధి చేసి యునెస్కో గుర్తింపుకు ప్రయత్నా లు చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా టూరిజం శాఖ స్పందించి ప్రైవేటీకరణకు బదులు ప్రభుత్వమే టూరిజం హోటల్, గదులు, బార్ అండ్ రెస్టారెంట్ల ను నడపే విధంగా చూడాలని పర్యాటకులు కోరుతున్నారు.

### ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాం!!



**డైరెక్టర్ ఈ జయప్ప...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టూరిజం అభివృద్ధి చేసి టూరిజం ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని చూస్తుంది కావున ఈ విషయం మై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని టూరిజం శాఖ డైరెక్టర్ ఈ జయప్ప పేర్కొన్నారు.

---

## లేపాక్షిలో నేటి నుంచి ప్రారంభమైన

# శరన్నవరాత్రి వేడుకలు

**లేపాక్షి మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయంలో నేటి నుంచి అక్టోబర్ రెండు వరకు శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు ఆదివారం సాయంత్రం ఆలయం ముందు పాంప్లేట్ ని విడుదల చేయడం జరిగింది, ప్రతి రోజు ఒక్కొక్క అలంకారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు 22న శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకారం, 23 న శ్రీ గాయత్రీ దేవి అలంకారం, 24 న శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకారం, 25న శ్రీ కాత్యాయనీ దేవి అలంకారం, 26న శ్రీ మహాలక్ష్మి అలంకారం, 27న శ్రీ లలితా దేవి అలంకారం, 28న శ్రీ చండీ దేవి అలంకారం, 29న మూలా నక్షత్రం సరస్వతి అలంకారం, 30న శ్రీ దుర్గా దేవి అలంకారం, అక్టోబర్ 1వ తేదీన శ్రీ మహిషాసుర మర్దిని అలంకారం, 2వ తేదీన శ్రీ రాజరాజేశ్వరి అలంకారం ఉంటుందని తెలిపారు అదేవిధంగా వచ్చే భక్తాదులకు ప్రసాదాలు కూడా పంపిణీ చేస్తున్నారు శరన్ నవరాత్రి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని చైర్మన్ రమణ అందరిని



కోరారు , అనంతరం ఈవో నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రతిరోజు 11.30 గంటలకు మహా మంగళహారతి ఉంటుందన్నారు ,ఒక్కరోజు అలంకారం కొరకు నమోదు చేసుకోవచ్చున్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసరావు, లక్ష్మీ నరసింహ శర్మ, పురావస్తు శాఖ అధికారి రాము, గైడ్ రఘు, దేవాదాయ శాఖ ఈవో అసిస్టెంట్ మల్లికార్జున వీఆర్వో రాజేష్, లేపాక్షి తలారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరిక... - పోస్టు పెట్టిన వ్యక్తి అరెస్టు**



**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే అటువంటి వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపుతామని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఐపీఎస్ హెచ్చరించారు. ఆ దిశగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్ట్ పెట్టిన ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్పీ వెల్లడించారు. తద్వారా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టే వారికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ముద్దాయి అరెస్టు వివరాలు పుట్టపర్తి లోని జిల్లా పోలీసు కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ గారు ఆదివారం మీడియాకు వెల్లడించారు. కదిరి పట్టణం లోని జౌకుపాలెంకు చెందిన కౌలేపల్లి అంజాద్ ఖాన్ అలియాస్ మెగా అంజాద్ అను వ్యక్తి సోషల్ మీడియాలో ప్రజల మధ్య వైషమ్యాలను ప్రేరేపించేలా పోస్టులు పెట్టాడన్నారు. దీనితో కదిరి పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లో గతంలో 2021 ,2024, 2025, సంవత్సరంలో రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు, ఒక కిడ్నాప్ కేసు, ఒక చీటింగ్ కేసు విషయంలో ఇతనిపై ఇప్పటివరకు 5 కేసు లు వివిధ సెక్షన్లో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. జౌకు పాలెంకు చెందిన అంజాద్ ఖాన్ కంటిన్యూ సోషల్ మీడియాలో అసభ్య కరమైన రీతిలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతుండడంతోనే అతనిపైకేసు నమోదు చేసిఅరెస్టు చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో మహిళలు, బాలికల పట్ల అసభ్యకరమైన రీతిలో పోస్టులు పెట్టిన అదేవిధంగా కులాల, పార్టీలపరంగా రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లాలో ఉన్న ఐదు సబ్ డివిజన్లలో సోషల్ మీడియా పోస్టులపై గట్టి నిఘా ఉంచామని ఎప్పటికప్పుడు వాటిపై మానిటరింగ్ చేస్తున్నామన్నారు.శ్రీ సత్య సాయి జిల్లాలో కమ్యూనిటీ పరంగా, పొలిటికల్ పరంగా ప్రతి ఏరియా సెన్సిటివ్ కాబట్టి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టేటప్పుడు ఆలోచించి పోస్ట్ చేయాలని సూచించారు. యువత సోషల్ మీడియా మంచి కోసమే వినియోగించాలని ఎస్పి సూచించారు.

---

## జంక్ ఫుడ్, మొబైల్ వ్యాపకం చిన్నారుల భవితకు అవరోధాలు

**మోటివేషనల్ స్పీకర్ వాసిరెడ్డి అమర్నాథ్**




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఉజ్వల భవిష్యత్తు పొందాల్సిన చిన్నా రుల మానసిక, శారీ రక వికాసానికి తోడ్పాటు అందించి బాల్య దశలో మొబైల్ వ్యాపకం, జంక్ ఫుడ్, క్రమ శిక్షణారాహిత్యం చిన్నారుల భవితకు అవరోధాలుగా మారు తున్నాయని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, రచయిత, విద్యావేత్త వాసిరెడ్డి అమర్నాథ్ పేర్కొన్నారు. రెండో రోజు ఆదివారం స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో పీవీఎస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో బాలమిత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ ర్నాథ్ మాట్లాడుతూ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వంటి విద్యార్థి దశలో చిన్నారులు మానసిక శారీరక వికాసానికి, ఆరోగ్యవంతమైన జీవనం పొందడానికి, జ్ఞాన సముపార్జనకు ఉపయోగించుకోవాల్సిన విలువైన సమయంలో జ్ఞాన సమపార్జన కోసం వినియోగించాల్సిన ఆధునిక సాంకేతిక పరికరమైన మొబైల్ ఫోను సద్వినియోగం చేసుకొనక, మొబైల్ వ్యాపకములో పడి కాలాన్ని వ్యక్తం చేసు కుంటున్నారని, ఇతరు లతో, కుటుంబ సభ్యు లతో, స్నేహితులతో కలవకపోవడం, ఏకాం తముగా ఉండడానికి ఇష్టపడడం, ప్రతి చిన్న విషయానికి చిరాకు పడడం, ఆలోచన శక్తి కోల్పోవడం, క్రమశిక్షణ రహితంగా మెలగడం, చెడు అలవాట్లకు గురికావడం , సమా జానికి దూరం గా మెలగడం వంటి అవ లక్షణాలకు గుర వుతున్నారన్నారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్ పొందడానికి అవసరమైన పౌష్టి కాహారం స్వీకరించక పైపై మెరుగులు, రుచులు అందించే జంక్ ఫుడ్ వినియోగం వలన శారీరక పట్టుత్వం కోల్పోయి చిరుప్రాయంలోనే రోగాలకు గురికావా ల్సిన పరిస్థితి చేరుకుంటున్నార న్నారు. ఇంటిలోని పెద్దలు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు చిన్నా రుల మానసిక పరిస్థితిని గమనించా లని, వారితో స్నేహపూర్వకంగా మెలగాలని, మొబైల్ వ్యాపకానికి దూరంగా ఉంచేలా ఆటపాటల తో వారిని ఉత్సాహ పరచాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. క్రమ శిక్షణాయుత జీవన విధానానికి మార్గదర్శ కులుగా నిలవాల న్నారు. ఈ కార్యక్రమం లో పీవీఎస్ పాఠశాల చైర్మన్ పివి నాయు డు, ప్రిన్సిపాల్ మనీషా, ఉపాధ్యా యులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

---

## రికార్డులు తారుమారు చేసి జవాను భూమి కాజేశారు..

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** తన తాతగారైన ఆర్మీ జవాన్ గూడా వెంకటేష్ భూమిని రికార్డులు తారుమారు చేసి ఆక్రమించారని ఆర్మీ జవాన్ కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.



కొత్తచెరువు మండలానికి చెందిన గూడా వెంకటేష్ కు ప్రభుత్వం 1982లో కప్పలబండ పొలంలోని సర్వే నెంబర్ 266 -1లో 5ఎకరాల 25 సెంట్లు భూమిని దేశానికి ఆయన చేసిన సేవకులను గుర్తించి సాగు చేసుకోవడానికి ప్రభుత్వ భూమి మంజూరు చేసింది. గూడ వెంకటేష్ మరణానంతరం తన కుమారుడైన గూడా శ్రీనివాసులు పేరిట రికార్డులు నమోదయ్యాయి. నాటి నుంచి నేటి వరకు తామే సాగులో ఉన్నామని ప్రతి సంవత్సరం పంటలు సాగు చేస్తున్నామని బాధితుడు శ్రీనివాసులు తెలిపారు. కానీ రెండు సంవత్సరాల క్రితం కొత్తచెరువు గ్రామానికి చెందిన అనంత కిష్టప్ప అనే వ్యక్తి భూ రికార్డులను తారు మారుచేసి తన పేరు రికార్డులలో నమోదు చేసుకున్నాడని తెలిపారు. అప్పటి నుంచి ఏ పంట సాగుచేసినా దానిని ధ్వంసం చేస్తూ దౌర్జన్యంగా భూమిని లాక్కోవాలని ప్రయత్నిస్తున్నారని వాపోయారు. ఇటీవల 3 లక్షల రూపాయలు వెచ్చించి పొలానికి కంచ వేశానని దానిని కూడా ఇటీవల కాలంలోనే ధ్వంసం చేశారని బాధితులు వాపోయారు. వీటన్నింటికీ ఆధారాలు తీసుకొని రెండు సంవత్సరాల నుండి రెవెన్యూ, పోలీసు అధికారులను ఆశ్రయించిన ఫలితం లభించలేదన్నారు. ఇప్పటికీ మాకు న్యాయం జరగలేదని ఇక మా కుటుంబానికి ఆత్మహత్య శరణ్యమని కన్నీరుపెట్టుకున్నారు. ఇదే విషయంపై స్థానిక నాయకులు, అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి ఫలితం లభించలేదన్నారు. కావున సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల దృష్టికి తీసుకువెళ్తే న్యాయం జరుగుతుందని బాధిత రైతు గూడా శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

# నేడు పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

**- తెదేపా ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదినం సందర్భంగా సోమవారం ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు.. సోమవారం ఉదయం గాంధీనగర్ లోగల శివాలయం నందు పరిటాల శ్రీరామ్ పేరిట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారికి అభిషేకం,అర్చన చేయించి శ్రీరామ్ జన్మదిన వేడుకలను ప్రారంభిస్తున్నట్లు తెదేపా నాయకులు వెల్లడించారు. అదేవిధంగా గాంధీ నగర్ లో గల తెదేపా కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి కార్యకర్తలు నాయకులు సమక్షంలో ఆనందోత్సవాల మధ్య పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించచడం జరుగుతుందని అనంతరం కార్యాలయం ముందు భాగంలో పేదలకు అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గల పేషెంట్లకు బ్రెడ్లు పండ్లు పంపిణీ కార్యక్రమం అందివ్వడం జరుగుతుందని, తదనంతరం ధర్మవరం పట్టణంలో గల రెండు అన్నా క్యాంటీన్లతో పాటు సిద్దయ్యగుట్ట లోగల సాయిబాబా దేవాలయం నందు పేదలకు ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించచడం జరుగుతుందని ఈ సందర్భంగా తెదేపా నాయకులు తెలియజేశారు. అదేవిధంగా ఎర్రగుంట సర్కిల్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు ధర్మవరం నియోజకవర్గంలో గల కార్యకర్తలు,నాయకుల సమక్షంలో పెద్ద ఎత్తున కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించచడం జరుగుతుందని, అనంతరం ఎర్రగుంట పార్టీ కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులకు విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో గల పలు వార్డులలో గల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛత సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెదేపా నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పరిచే సుధాకర్, శ్రీశైలం పురుషోత్తం గౌడ్ మహేష్ చౌదరి, కొత్తపేట ఆది, జింకా పురుషోత్తం, నాగూర్ సేన్, సనత్ కుమార్, గంగారపు రవి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు శ్రీకారం

**మాజీ మంత్రి రామచంద్ర రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్**



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తండ్రి దివంగత నేత మాజీ మంత్రి రామచంద్రారెడ్డి పేరిట గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిమ్మల శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం గుమ్మయ్య గారి పల్లి సమీపంలోని సూర్యదేవర స్కూల్ గ్రౌండ్ లో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అందుకు సంబంధించిన క్రీడ మైదానాన్ని మండల టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పెనుగొండ నియోజకవర్గంలోని క్రికెట్ జట్లు ఈ టోర్నమెంట్లో వెయ్యి రూపాయల చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సుబహన్ 8431319686, రోహిత్ 8179848599, ప్రతాప్ నాయుడు 8374091064 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఆట నిర్వాహణలో షరతులు వర్తిస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, కురుబ మహేంద్ర, మల్లికార్జున, డైరెక్టర్ రవినాయక్, కలీమ్ ఖాన్, నరేంద్ర, మామిడి కాయల హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

**- భవిష్యత్తులో పదేపదే నేరాలకు పాల్పడ కూడదు.**
**- రూరల్ ఎస్సై శ్రీనివాసులు.**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ పరిధిలోని రౌడీషీటర్లకు రూరల్ ఎస్సై శ్రీనివాసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... లైంగిక నేరాలకు పాల్పడకూడదని, చట్టపరంగా జీవించాలని వారు తెలిపారు. భవిష్యత్తులో పదేపదే ఇటువంటి నేరాలు గాని ఏ ఇతర నేరాలకు పాల్పడినచో తిరిగి రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

**చట్టపరంగా జీవించండి.... టూ టౌన్ సీఐ రెడ్డప్ప**

టూ టౌన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు అందరూ కూడా చట్టపరిధిలోనే జీవించాలని టూ టౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా టూటౌన్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఫోక్ షో, మహిళలను వేధించడం, మహిళలు మానసికంగా శారీరకంగా వెంటపడి వేదించడం, లాంటి కేసుల యందు ముద్దాయిలు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రవర్తనలో మార్పు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మహిళల పైన నేరాలకు పాల్పడితే వారి పైన అపెండెన్స్ సీడ్స్ ఓపెన్ చేయబడుతుందన్నారు. అంతేకాకుండా అనునిత్యం పోలీస్ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయం అద్భుతం..

**అతిధులను సన్మానించిన ఆలయ చైర్మన్ రమానందన్**



లేపాక్షి మేజర్ న్యూస్ లేపాక్షి ఆలయం అద్భుతంగా ఉందని కేంద్ర జాయింట్ సెక్రటరీ మినిస్టర్ ఆఫ్ టెక్స్టైల్స్ పద్మినిసింగ్లా పేర్కొన్నారు ఆమె ఆదివారం సాయంత్రం లేపాక్షి ఆలయాన్ని సందర్శించడం జరిగింది ఆమెతోపాటు సెంట్రల్ సిల్క్ బోర్డు కార్యదర్శి సమర్థ,రాష్ట్ర సిరి కల్చర్ అడ్డిసినల్ డైరెక్టర్ అరుణకుమారి, డిస్ట్రిక్ట్ సిరికల్చర్ అధికారి శోభారాణి పాల్గొన్నారు వీరికి ఆలయ అర్చకులు శ్రీనివాసులు , ఆలయ చైర్మన్ రమానందన్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం ఆలయ గైడ్ ద్వారా ఆలయ విశిష్టతను తెలియజేశారు, వేలాడే స్తంభం, విరువుపన్న రక్త చాయలు, అర్ధాంతంగా ఆగిన కళ్యాణ మంటపం, పెయింటింగ్, సీతాదేవి పాదం తదితర వాటిని చూసి తన్వయత్వం చెందారు ఆ తర్వాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీతారాములు,శివాహుకేరి, చంద్రమోహనరెడ్డి, పార్థసారథి,శ్రీనివాసులు,హరిబాబు, వీఆర్వో రాజేష్ పాల్గొన్నారు.

## తాడిమర్రిలో నేడు

## పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, యువ నాయకులు పరిటాల శ్రీరామ్ జన్మదినం సందర్భంగా నేడు తాడిమర్రిలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వినర్ కుచి రాము ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ . మండల కేంద్రంలోని జెండా కట్ట వద్ద ఉదయం 10 గంటలకు ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని మండల కన్వీనర్ కూచి రాము పిలుపునిచ్చారు. అలాగే ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూడా కేక్ కటింగ్ మరియు భోజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## 10 రోజులుగా చెత్త సేకరణ బంద్

**- పట్టించుకోని మున్సిపాలిటీ యంత్రాంగం.**
**- 40 వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ అశోక్ చొరవతో... చెత్త సేకరణ**




శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: పట్టణంలో 40 వ వార్డ్ నందు గల తారకరామాపురం, గుట్ట కింద పల్లి లో గత 10 రోజులుగా మున్సిపాలిటీ సిబ్బంది చెత్త సేకరణకు దూరంగా ఉన్నారు. వార్డు నందు చెత్త పేరుకు పోయి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు 40 వ వార్డ్ ఇంచార్జ్ అశోక్ ఆధ్వర్యంలో డోర్... టు... డోర్... చెత్త సేకరణ చేయడమైనది. మున్సిపాలిటీ శానిటేషన్ ట్రాక్టర్ డ్రైవర్ అనారోగ్య కారణంగా విధులకు రాకపోవడంతో వార్డులో చెత్త నిల్వ ద్వారా దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో వార్డు లోని టిడిపి కార్యకర్త డి. ప్రసాద్ తన సొంత ట్రాక్టర్ ద్వారా ప్రతి వీధిలో నిలువ ఉన్న చెత్తతో పాటు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించడంతో వార్డులో శుభ్రత నెలకొంది. వార్డు శుభ్రతకు చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు పరిటాల శ్రీరామ్ కు ట్రాక్టర్ యజమాని మరియు డ్రైవర్ ప్రసాద్ కు టిడిపి వార్డు ఇంచార్జ్ అశోక్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## సత్ఫలితాలను అందిస్తున్న ఇంకుడు గుంతలు

**ఇంకుడు గుంతలతో బోరు బావులకు రీఛార్జ్**



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణం మరియు బాలికల వసతి గృహం ప్రక్కన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు ఎంపీడీఓ భాస్కర్ ,ఉపాధి హామీ ఏపీఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ చైర్మన్ బోయ సురేష్ రూఫ్ వాటర్ హార్వేస్టింగ్ స్ట్రక్షర్ ఇంకుడు గుంతను గత కొద్ది రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగింది.గత మూడు రోజుల నుంచి వస్తున్న చిన్నపాటి వర్షానికి ఇంకుడు గుంతకు నీరు వచ్చి చేరింది.దీంతో అక్కడున్న బోర్లని తప్పు దొరికినట్లు అయింది హైస్కూల్ బోరు,బాలికల వసతి గృహం బోరు, కళాశాల మోటర్లు సమీపంలో ఉండడంతో వాటికి నీరు పెరిగినట్లు పలువురు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రైతులు కూడా తమ పంట పొలాలలో ఉపాధి హామీ ద్వారా వస్తున్న ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే బోరుబావులకు ఎంతో తంపుగా ఉంటుందని తెలియజేశారు.హైస్కూల్లో 52 వేల రూపాయలతో ఉపాధిహామి ద్వారా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అయితే అనతి కాలంలోనే చిన్నపాటి వర్షాలు కూడా నీరు వచ్చి చేరడంతో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలియజేశారు. ఇంకుడు గుంత ఏర్పాటుకు సహకరించిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పలు పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్** ధర్మవరం సబ్ డివిజన్లోని రామగిరి సర్కిల్ తో పాటు కనగానపల్లి, సికె పల్లి, పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. రికార్డులు రిసెప్షన్ కౌంటర్ ,లాకప్ గదులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు,

పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.విజిబుల్ పోలింగ్ సమర్థవంతంగా నిర్వహించి రాత్రిపూట గస్తీలు పెంచాలన్నారు.సమస్య ఆత్మకమైన గ్రామాలలో నైట్ హాల్ట్ లు చేపట్టి సైబర్ మోసాలు,మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ చేయడంలో స్థానిక సమస్యలు, సవాళ్లను గురించి స్థానిక పోలీసు అధికారుల ద్వారా తెలుసుకున్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే ప్రాంతాలను గుర్తించి నిరంతరం డ్రోన్ కెమెరాలతో నిఘాపెట్టాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని ఉపేక్షించవద్దన్నారు.

శాంతి భద్రతలకువిఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ గారు సిబ్బందికి సూచించారు. ఎస్పీ గారి వెంట ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్, సీఐ శ్రీధర్ , ఎస్ఐలు రిజ్వాన్ సుధాకర్ యాదవ్, సత్యనారాయణ సిబ్బంది ఉన్నారు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

## - పట్టణ సీఐ నగేష్ బాబు.

**మడకశిర, మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలో ఉన్న పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం పట్టణ సిఐ నగేష్ బాబు పోక్సో కేసులలో అదేవిధంగా ఇతరత కేసులలో గతంలో నిందితులుగా ఉన్న రౌడీషీటర్ లను స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఆదివారం నిందితులు స్టేషన్ కు రావాలన్నారు. మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు పునరావృతం కాకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు.. మహిళలపై నేరం చేసేవారు పై రౌడీ షీట్స్ ఓపెన్ చేసి, నిత్యం నిఘా ఉంచడం జరుగుతుందని, మరలా నేరం చేసేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అటువంటి నేరస్థుడిని అలవాటుపడిన నేరస్థునిగా గుర్తించి, న్యాయస్థానంలో శిక్షలు



కఠినంగా పడేటట్లు ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో మహిళల భద్రతకు ప్రాధాన్యతలు ఇచ్చి, ప్రతి రోజు శక్తి టీమ్ ద్వారా అన్ని ప్రాంతాలలో తిరిగి సమాచారం సేకరించి మహిళల రక్షణకు, నేరస్థుల శిక్ష కు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# అగళి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీఐ



**అగళి మేజర్ న్యూస్:** అగళి పోలీస్ స్టేషన్ ను సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నెలవారి నేరాల సమీక్షల్లో భాగంగా ఆదివారం మడకశిర సీఐ ఏ. రాజ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్రైమ్ రికార్డులను తనిఖీ చేసి పాత నేరస్తులు రౌడీ షీటర్లు ఫోక్సో కేసులో నమోదైన వారి వివరాలు తెలుసుకుంటూ వారు సత్ప్రవర్తనతో మెలిగేలా చూడాలని, ఆడవాళ్లపై ఎలాంటి నేరాలకు అఘాయిత్యాలకు పాల్పడకూడదని హెచ్చరించడం జరిగింది. అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడంతో పాటు పేకాట,దొంగతనాలు, బహిరంగంగా మద్యం సేవించడం,గంజాయి పూర్తిగా అడ్డుకట్ట వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్సైని, సిబ్బందిని ఆదేశించారు. సమస్యలపై పోలీస్ స్టేషన్ కు వచ్చే మహిళలు, ప్రజలకు సత్వరమే పరిష్కారం, న్యాయం అందించాలని సూచించారు. మండలంలో ఎక్కువగా భార్యాభర్తల గొడవలు,భూ సమస్యలు వస్తున్నాయని,జాతీయ రహదారి ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరేష్, ఏ. ఎస్.ఐ. లు శ్రీరాములు, బషీర్, కానిస్టేబుల్ శివ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పితృ తర్పణాలు!

## - బ్రాహ్మణ సేవా ట్రస్ట్ సేవలు భేష్



**హిందూపురం మేజర్ న్యూస్:** ప్రతి యేటా తరహాలోనే ఈ ఏడాది కూడా మహాలయ అమావాస్యను పురస్కరించుకుని హిందూపురంలో బ్రాహ్మణ సేవా ట్రస్ట్ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించింది. ఆదివారం డిబి కాలనీ బ్రాహ్మణ వైదిక భవన్ లో మహాలయ అమావాస్య పర్వదిన సందర్భంగా పితృ దేవతలకు తర్పణాలు వదలడానికి హిందూపురం, పెనుకొండ, మడకశిర తదితర ప్రాంతాల నుండి బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. బ్రాహ్మణ సేవా ట్రస్ట్ కమిటీ అందుకు అవసరమైన ఏర్పాట్లను చక్కగా చేసింది. ఎలాంటి ఇబ్బందులు కాకుండా వాహనాల పార్కింగ్ సౌకర్యం, అవసరమైన మేరకు పురోహితులను రప్పించడం, పూజా సామాగ్రిని అందుబాటులో ఉంచడం పట్ల పితృ తర్పణాలు వదలడానికి వచ్చిన వారు హర్షం వ్యక్తం చేశారు. శాస్త్రీయ%శీ% గా మహా పవిత్రమైన ఈ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ

## అనాథ వృద్ధుడి కంటి చికిత్స కోసం రూ. 10 వేలు ఆర్థిక సాయం చేసిన ప్రశాంత్



**కదిరి, మేజర్ న్యూస్ :** అమడగూరు మండలం లోని గాజులపల్లి గ్రామంలోని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి కదిరి హరీష్ స్కూల్ అడ్వైజర్, మానసధార సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎం.ఎస్. ప్రశాంత్ ఆది వారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అదేవిధంగా వృద్ధాశ్రమంలో కంటి సమస్యతో బాధ పడుతున్న వెంకట రమణ అనే అనాథ వృద్ధుడి కంటి చికిత్స కోసం రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు పద్మా, శ్రీనివాస, సతీ మణి సరితాప్రశాంత్ జ్ఞాపకార్థం తమవంతుగా వృద్ధాశ్రమానికి ఈ ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఇప్పటికే మానసధార సేవా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన పేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా తనకెంతో సంతృప్తి నిస్తుందని చెప్పారు. కాగా అనాథ వృద్ధుడు వెంకట రమణ కంటి చికిత్స కోసం దాదాపు రూ. 30 వేలు ఖర్చు అవుతుందని, ఇతనికి ఆధార్ కార్డు కూడా లేదని, కావున దాతలు ఎవరైనా ముందు కొచ్చి ఆర్థిక సహాయం చేయగలరని ఆయన కోరారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన మాజీ ఎస్పీ రత్న



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా మాజీ ఎస్పీ రత్న కుటుంబ సమేతంగా సందర్శించారు, ఈ సందర్భంగా ఆమెకు అర్చకులు శ్రీనివాసులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆ తర్వాత ఆలయ విశిష్టతను తెలియజేయడం జరిగింది వేలాడే స్తంభం, విరూపణరక్షచాయలు, ఏడుశిరస్సుల నాగేంద్రుడు, పెయింటింగ్, అర్ధాంతంగా ఆగిన కళ్యాణ మండపం తదితర వాటిని చూసి తన్మయత్వం చెందారు అదేవిధంగా ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు,అనంతరం లేపాక్షి చైర్మన్ రమానందన్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది,వీరి వెంట హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు తప్పక హాజరుకండి

### తహశీల్దార్ షాబుద్దీన్

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నేడు(సోమవారం) ఉదయం 9:30 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహశీల్దార్ షాబుద్దీన్ సూచించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడమే లక్ష్యమని ఆయన తెలిపారు.

## హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### డి.ఎస్.పి మహేష్



**హిందూపురం మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరస్తామని ఇందులో ప్రధానంగా అసాంఘిక కార్యకలాపాల అణిచివేయడానికి కృషి చేస్తామని హిందూపురం డి.ఎస్.పి మహేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి మహేష్ ఆధ్వర్యంలో హిందూపూర్ రూరల్, అప్గ్రేడ్ స్టేషన్ ,వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ లలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుంద ని డిఎస్పి మహేష్ హెచ్చరించారు.ఇదే విధంగా బాలికలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ఆపై దాడులు దౌర్జన్యాలు చేస్తే అట్టి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.గత జీవితాన్ని మరిచిపోయి సన్మార్గంలో పయనించాలని రౌడీషీటర్లకు డి.ఎస్.పి సూచించారు,సిఐలు రాజగోపాల్ నాయుడు , అబ్దుల్ కరీం, జనార్దన్, ఆంజనేయులు విడివిడిగా ఆయా పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు

# నూతన వస్త్రాల పంపిణీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకొని నగరంలోని ఆజాద్ నగర్ లో ఆదరణ సేవా హోమ్ లో వసతి పొందుతూ విద్యను అభ్యసిస్తున్న పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస రావు ధర్మపత్ని సరళ. కుమార్తె శ్రీలత, శ్రీనాథ మనవడు, మనవరాలు శ్రేయస్, శ్రేష్ట కుటుంబ సభ్యులందరూ కలిసి నూతన వస్త్రాలను ఆదివారం పంపిణీ చేశారు. నూతన వస్త్రాలను అందించిన దాతలకు ఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, శ్రీమతి ముంతాజ్ ఆదరణ కృతజ్ఞతలు తెలిపారు.ం

# నేడు పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

## తెదేపా ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదినం సందర్భంగా సోమ వారం పాలచర్ల గ్రామంలో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఎస్సీ సెల్ కన్వీనర్ పాలచర్ల ముత్యాలప్ప మాట్లాడుతూ.. సోమవారం ఉదయం శివాలయం నందు పరిటాల శ్రీరామ్ పేరిట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారికి అభిషేకం, అర్చన చేయించి శ్రీరామ్ జన్మదిన వేడుకలను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

# లక్ష రూపాయల విరాళం అందజేసిన హలుకూరు కాంత రాజు



**అమరాపురం మేజర్ న్యూస్:** అమరాపురం పట్టణంలోని హిందూ మహాగణపతి నిర్వాహకులు వినాయక సేవా సమితి సభ్యులను కలిసి రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీబీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు మహాగణపతి ఉత్సవాలకు విరాళంగా లక్ష రూపాయలు అందజేయడం జరిగింది. ఈ ప్రాంతంలో ఆదర్శంగా నిలిచే వైకాపా వైకాపా నాయకుడు రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు సేవను శ్రీనివాస్ మూర్తి, హనుమంత రాజు తదితరులు కొనియాడారు. తన వంతు సహాయం అందించిన ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ త్రిలోకనాథ్, మల్లికార్జున, హనుమంతరాయ, నగే గౌడ, హరీష్, రంగస్వామి, మంజునాథ్, సిద్దేశ్, చెన్నప్ప, లింగరాజు, హరినాథ, కాంతరాజు, రాము, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

### సీఐ శివరాముడు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రస్తుత నా గరిక ప్రపంచంలో మహిళలు, చిన్నా రుల పట్ల అనుచితంగా మాట్లాడడం, అమానుషంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ శివ రాముడు తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళలను మానసికంగా, శారీరకంగా వేధించ డం, ఫోక్సో కేసులు నమోదైన ముద్దాయి లకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరికలు చేశారు. పాఠశాలలు, కళాశాలలు కు వెళ్లే విద్యార్థి నీల పట్ల, మహిళల పట్ల అనాగరికంగా ప్రవర్తించిన వేధించిన ఇబ్బంది పరచడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, ఆకతాయి చేష్టలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటువంటి వారిపై సెక్సువల్ అపెండర్స్ షీట్స్ నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# ఎక్సైజ్ అధికారుల పహారాలో మద్యం గొలుసు దుకాణాలు






-ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీకి తూట్లు పొడుస్తున్న లైసెన్స్ మద్యం దుకాణదారులు
-ఎం ఆర్ పి ధరలకు మించి అమ్మకాలు జరుగుతున్నా పట్టించుకోని వైనం
-గ్రామాల్లో ఎన్నికల పోలింగ్ బూతులను తల దన్నేలా మద్యం గొలుసు దుకాణాలు
-అధికారులు మామూళ్లకు కక్కుర్తి పడుతున్నారని పెద్ద ఎత్తున విమర్శలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన ఎక్సైజ్ పాలసీకి అబ్కారీ అధికారులు తూట్లు పొడుస్తున్నారన్న విమర్శలు ప్రతిచోట వ్యక్తం అవుతున్నాయి. నెల మామూళ్లకు కక్కుర్తి పడుతున్న ఎక్సైజ్ అధికారుల నిర్వాహకంతో ఉరవకొండ ఎక్సైజ్ పరిధిలో మద్యం వ్యాపారం దొడ్డిదారిన నడుస్తోంది. లైసెన్స్ మద్యం దుకాణాల యజమానులు ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఎం ఆర్ పి ధరలకు మించి మద్యం అమ్మకాలు జరుగుతున్న లైసెన్స్ దుకాణాల యజమానులు సామాన్య ప్రజల జేబులకు చిల్లులు వేస్తున్నారు. ఎన్నికల పోలింగ్ బూతులకు తక్కువ, బెల్ట్ దుకాణాలకు ఎక్కువ అన్న చందంగా ఉరవకొండ ఎక్సైజ్ శాఖ పరిధిలో అక్రమ మద్యం వ్యాపారం జరగడంతో ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతుంది. గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్న ప్రభుత్వ ఆదేశాలను మద్యం లైసెన్స్ దుకాణాల యజమానులు బేఖాతరు చేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలన లో నాసిరకం మద్యం బ్రాండ్లతో పాటు మద్యాన్ని అధిక ధరలకు విక్రయించి ప్రజల ప్రాణాలను హరించేస్తున్నారని అప్పటి ప్రతిపక్ష తెదేపా వారిపై దుమ్మెత్తి పోసింది. వారితో పోల్చితే తాము తక్కువేమి కాదన్న చందంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ నేతలు మద్యం అమ్మకాల్లో భారీ అవకతవకలకు తెర తీశారు. మమ్మల్ని అడిగేవారు లేరన్న ధీమాతో లైసెన్స్ దుకాణదారులు ఊరువాడ మద్యం గొలుసు దుకాణాలకు అనుమతులు ఇచ్చేశారు. బెల్ట్ దుకాణాలను నియంత్రించాల్సిన అబ్కారీ అధికారులు తమకు సంబంధం లేదన్న విధంగా చోద్యం చూస్తున్నారు. దీంతో తమని ప్రశ్నించేవారు లేరన్న ధీమాను లైసెన్స్ దుకాణాల యజమానులు ప్రదర్శించడంతో ఉరవకొండ ఎక్సైజ్ పరిధిలోని గ్రామ గ్రామాన, ప్రతిచోట విచ్చలవిడిగా మద్యం గొలుసు దుకాణాలు దర్శనమిస్తున్నాయి. చాలా గ్రామాల్లో ఎన్నికల పోలింగ్ బూతులను తలదన్నేలా మద్యం బెల్టు దుకాణాలు ఉన్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. నెల నెల మామూళ్లకు కక్కుర్తి పడుతున్న ఎక్సైజ్ అధికారులు గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాల నిర్వహణకు బహిరంగ ద్వారాలు తెరిచేశారు. ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ కలిగిన 7 మద్యం దుకాణాలు ఉన్నాయి. మండలంలోని ఆమిద్యాల గ్రామంతో కలిపి పట్టణంలో 5 మద్యం దుకాణాలు, విడపనకల్లు మండల కేంద్రంతో పాటు పాల్తూరులో ఒక్కటి చొప్పున రెండు దుకాణాల్లో మద్యం అమ్ముకునేందుకు లైసెన్స్ దారులు అనుమతులు కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో మద్యం విక్రయాలు భారీగా పెంచుకొని సొమ్ము చేసుకునేందుకు లైసెన్స్ దుకాణదారులు అడ్డదారుల్లో ఊరు వాడా గొలుసు దుకాణాలకు తెర తీశారు. ఈ క్రమంలో పుట్టుగొడుగులను మించి దాదాపు ప్రతి గ్రామంలో మద్యం బెల్టు దుకాణాలు పుట్టుకొస్తున్నాయి. అన్నిచోట్ల గొలుసు దుకాణాల నిర్వాహకులు నుంచి లైసెన్స్ దారులు ముందస్తుగా నచ్చిన కాటికి అడ్వాన్సులు తీసుకొని వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. ఎక్సైజ్ పరిధిలో ఉరవకొండ మండలంలోని చిన్న ముష్టూరు, కోనాపురం, షేక్షానిపల్లి, షేక్షానిపల్లి తాండ, రాకెట్ల, మోపిడి, నింబగల్లు, నెరమెట్ల, విడపనకల్లు మండలంలోని కొత్తకోట, డోనేకల్, గడేకల్, కరకముక్కల, వేల్పుమడుగు, చీకులగురికి, కొట్టాలపల్లి తదితర గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. పట్టణంలో లైసెన్స్ మద్యం దుకాణదారులు ప్రతి మద్యం బాటిల్ పై ప్రభుత్వ ధరలను మించి అదనంగా రూ 10 లు చొప్పున ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వాహకులు అడ్మిరల్ బాటిల్ పై రూ.20లు, చీఫ్ లిక్కర్ పై రూ.10లు చొప్పున అదనంగా దోచేస్తూ నిరుపేద మధ్యతరగతి కుటుంబాల జీవితాలను చిద్రం చేస్తున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన అబ్కారీ అధికారులు, అడ్డదారుల్లో మద్యాన్ని విక్రయిస్తున్న లైసెన్స్ మద్యం దుకాణాదారుల తీరును అధికార కూటమి ప్రభుత్వానికి చెందిన కొందరు నేతలు బహిరంగంగా విమర్శిస్తూ, కూటమి ప్రభుత్వ అధినేత ఆదేశాలను చులకన చేస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. లైసెన్స్ మద్యం దుకాణాలు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 వరకు మాత్రమే తెరుచుకోవాలన్నది ఎక్సైజ్ శాఖ నిబంధన. అయితే ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి పట్టణంలోని మద్యం లైసెన్స్ దుకాణాలను వాటి యజమానులు ఉదయం 8 గంటలకే తెరుచుకున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో వారి పని తీరు పట్ల పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా మామూళ్ల మత్తు వదలి మద్యం అధిక ధరలను నియంత్రించి, గ్రామాల్లో ఎక్కడా మద్యం బెల్టు దుకాణాలను కనిపించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజినల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము






సప్తగిరి సర్కిల్

# ప్యాచ్ వర్క్ లోనూ బొక్కేశారు...

రూ. 24 లక్షలు ఖర్చుపెడితే.. 24 రోజులు కూడా మన్నికరాని వైనం..
ఎక్కడికక్కడ గుంతలమయం..
శ్రీనగర్ కాలనీ వద్ద తేలాడుతున్న కంకర..
ఇదీ.. నగరపాలక సంస్థ అధికారులు, కాంట్రాక్టర్ల పనితీరు

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చేందుకు సూపర్ సిక్స్ పథకాలు ఎంతో దోహదం చేశాయి. అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సర వ్యవధిలోనే సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అనంతపురం వేదికగా ఈనెల 10న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ సంకల్పించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోపాటు అతిరథ మహారథులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాదిమంది ప్రజలు ఈ సమావేశానికి తరలివచ్చారు. దీంతో అనంతపురం నగరంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ. 24 లక్షల రూపాయలతో దెబ్బతిన్న అంతర్గత రహదారులకు ప్యాచ్ వర్కులు చేసేందుకు నిర్ణయించారు. అయితే ఏముంది గర్వ కారణం. దెబ్బతిన్న రహదారులకు ప్యాచ్ వర్కులు చేసి కనీసం 24 రోజులు కూడా గడవకముందే రూ. 24 లక్షలు దుర్వినియోగం అయ్యాయని నగరవాసులు బాహటంగానే అంటున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కూడా నగరపాలక సంస్థ అధికారులు కాంట్రాక్టర్లు చూపిన చిత్తశుద్ధిని చివాట్లు పెడుతున్నారు. మరి ఇంత లోప భూయిష్టంగా పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఏ విధంగా బిల్లులు మంజూరు చేస్తారో..?

| S.No | Name of the Work | Est Cost |
|---|---|---|
| 1 | Laying of BT patches at Various Locations in 11-20 Divisions in Ananthapuramu Municipal Corporation, Ananthapuramu. | 9.90 Lakhs |





# ఘనంగా పంచముఖ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**- హాజరైన కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, బిజెపి నాయకులు.**






మడకశిర రూరల్ న్యూస్:విశ్వ గురువుగా ప్రపంచ దేశాలు పిలవబడే భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేంద్ర రాష్ట్ర పార్టీల సూచన మేరకు సేవ పక్షోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని తులసీదామా వృద్ధాశ్రమంలో ఆదివారం తులసి మాత వేణుగోపాల స్వామికి అదేవిధంగా పంచముఖ ఆంజనేయస్వామి లకు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని 54 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేసి ఇలాంటి పుట్టినరోజు వేడుకలను నరేంద్ర మోడీ వందేళ్లు జరుపుకోవాలని ఆకాక్షిస్తూ ఆయన సారథ్యంలో భారతదేశం అగ్రగామిగా నిలవాలని కోరుకుంటూ ప్రార్థించారు.అనంతరం ఆశ్రమ వ్యవస్థాపకుడు తిమ్మప్ప కు ఇటీవల రాజ్ టీవీ ఛానెల్ తిమ్మప్ప సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు ప్రకటించిన సందర్భంగా ఆయన ను భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమం లో కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ ఎస్. చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు కే ఎన్ పురుషోత్తం, పట్టణ సేవా పక్వాడ్ కన్వీనర్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లింకప్ప, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెలవాయి నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు రామలింగప్ప, మూర్తి శివకుమార్, విష్ణువర్ధన్, గోవర్ధన్ శివరామారెడ్డి, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ సాగులో అధిక దిగుబడి సాధించిన యువ రైతు సిద్ధార్థ

**-ఎకరా పొలంలో 65 బస్తాల దిగుబడి**




నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రస్తుతం ఆధునిక పరిజ్ఞానంతో రైతులు వ్యవసాయం లాభ సాటిగా లేదంటున్న తరుణంలో.. నల్ల మాడ మండలం దొన్నికోట కు చెందిన బసినేని యువరైతు సిద్ధార్థ పంటల సాగులో మక్కువ చూపుతున్నారు. యువ రైతు పంటల సాగు చేసి దాని లాభాలు నష్టాల గూర్చి పేర్కొన్నారు. దోన్నికోట గ్రామం నందు తన వ్య వ సాయ బోరుబావి పొలంలో సాగు చేసిన మాండవి వేరుశనగ ఎకరా పొలంలో సాగు చేసి 65 బస్తాలు దిగుబడి సాధించి నట్లు రైతు సిద్ధార్థ తెలిపారు.వ్యవసాయం పట్ల మక్కువ కలిగిన యువరైతు పంటలు సాగు చేయడానికి ఆసక్తి ఉండడం పట్ల పలు రకాల పంటలను సాగు చేస్తున్నారు. అధికారులు సలహాలు సూచనలు లేకపో యినా వ్యవసాయం పట్ల మక్కువ ఉండడంతో పంటల సాగు చేస్తున్నట్లు తెలిపారు. నష్టాలకు భయపడకుండా మొక్కవోనితో పంట లు సాగు చేస్తున్నట్లు యువ రైతు సిద్ధార్థ తెలిపారు. ప్రభుత్వం అధికారులు సూచ నలు సలహాలు అందిస్తే మరింత ముందుకు పోవడానికి తాను ముందు ఉంటానని వివరించారు. ప్రస్తుతం రైతులు నష్టాలు వస్తున్నాయన్న సంశయాన్ని ఛేదించి అధిక దిగుబడుల వైపు సాధించిన రైతు సిద్ధార్థ ను మండలంలోని పలు రైతులు అభినందిస్తున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బావ ఆశీ స్సులతో కొండమర్ల జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఆదివారం పుట్టపర్తి ఐ కేర్ డాక్టర్ రిజ్వాన్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి కంటి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్సలు అవసరమై న వారికి రెఫర్ చేశారు. కంటి సమస్య లతో బాధపడుతున్న దాదాపు 100 మందికి వృద్ధులు తదితరులు క్యాంపుకు హాజరైన వారికి మందులు, కంటి అద్దాలు ఉచి తంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జాకీర్ అహ్మద్, సాయిరాం భక్తుడు ఆంజనేయులు, గ్రామ కమిటీ శ్రీనివాసులు, జనసేన సతీష్, బాలకృష్ణారెడ్డి, జయ రెడ్డి, ఆవుల గంగుల ప్ప, డీజే రమణ, సురేష్, ఇర్షాద్, హైదరవలి, నాగరాజు, విజయ్, వెంకటేష్, శ్రీరాములు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సేవాపక్షోత్సవం..

# అనంతలో మెగా మెడికల్ క్యాంప్

**బిజెపి జిల్లా కార్యదర్శి డాక్టర్ పోగుల నాగేంద్ర, చిత్రాల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహణ**





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జయంతిని పురస్కరించుకొని, బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సేవ పక్షోత్సవాల భాగంగా అనంతపురం కమలానగర్‌లోని శ్రీ రాజ్యలక్ష్మి ఆశ్రమంలో ఉచిత రక్తపరీక్షలు, హోమియోపతి మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఆక్యుట్, క్రానిక్, పీడియాట్రిక్, గైనకాలజీ సంబంధిత వ్యాధులపై ఉచిత హోమియోపతి చికిత్సతో పాటు రక్తపరీక్షలు నిర్వహించారు. స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు.కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు చిత్రాల రాజేష్, బీజేపీ జిల్లా కార్యదర్శి డా. పోగుల నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించగాముఖ్య అతిథులుగా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ అధ్యక్షులు మోరుసు వెంకట రామన, శ్రీ రాజ్యలక్ష్మి ఆశ్రమం అధ్యక్షులు పరుచూరి సూర్యప్రకాశ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు.

వైద్య బృందంలో సీనియర్ హోమియోపతి నిపుణుడు డా. పోగుల కుమారయ్య, డా. భాగ్యరమ్య, డా. మండల వంశీ కృష్ణ, డా. షాహినా అజ్మీ, శ్రీ దాసరి శ్రీనివాసులు (శ్రీనివాస డైగ్నోస్టిక్ సెంటర్)తదితరులు సేవలందించారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు రత్నమయ్య, లలిత్ కుమార్, వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీ దేవమ్మ, వైస్ ప్రెసిడెంట్ పామిశెట్టి నాగరాజు, జిల్లా కార్యదర్శులు కే. మల్లికా, చైతన్య ఆర్, నారాయణరెడ్డి, ఐటీ జిల్లా కన్వీనర్ భీమా, లక్ష్మణ్, ప్రదీప్, పవన్, ఒబిరెడ్డి, శివ, రాయల చంద్రకళ, సౌభాగ్య దుగ్గుబాటి, తేజా రెడ్డి, నిచ్చెన మెట్ల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో మహిళలు, సీనియర్ సిటిజన్లు సహా వందలాది మంది ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు.

# మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు.



**మడకశిర, మేజర్ న్యూస్:** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మ దిన సేవా పక్షోత్సవాలలో భాగంగా ఆదివారం స్థానిక పట్టణంలోని సాయి బాబ మందిరం ఆవరణలో టౌన్ ప్రెసిడెంట్ జయరాం గౌడ,రూరల్ అధ్యక్షులు రామదాసు రావు,ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీరజ్జనపల్లి డి. కరేగౌడ, రోళ్ల మండల అధ్యక్షులు బద్రి నాయక్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రమేష్,నరసింహ మూర్తి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరానికి యువత, అభిమానులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. ,ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని అన్ని మండల అధ్యక్షులు,జిల్లా ,రాష్ట్ర నాయకులు,కన్వీనర్ హనుమంతప్ప,అమరాపురం అధ్యక్షులు మంజునాథ్,హే మవతి రాజు,మరియు అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డ్ మెంబర్‌ను పరామర్శించిన మెట్టు గోవిందరెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం అంబాపురం క్రాస్ వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ చిక్కన్న అతని భార్య శారదమ్మ బళ్లారికి వెళుతుండగా అకస్మాత్తుగా బైకు వచ్చి తగిలి, కిందకు పడి చిన్న ప్రమాదం జరిగినది. ప్రమాదం జరిగిన వార్త విన్న వెంటనే రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి కనేకల్ ప్రభుత్వ హాస్పిటల్ నందు ఆదివారం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్ తో చిక్కన్న అతని భార్య శారదమ్మకు ధైర్యంగా ఉండాలని పార్టీ మీకు తోడుగా ఉంటుందని ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, సీనియర్ నాయకులు జయరాం రెడ్డి, టైలర్ చిక్కన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుల్లగంపల్లి పంచాయతీలో దోమల నివారణకు ఫాగింగ్



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు విపరీతంగా వ్యాప్తి చెందడంతో విషజ్వరాలు ప్రబలి ప్రజలు అనారోగ్యాలు గురవుతున్నారన్న విషయం తెలుసుకొని మండలంలోని పులగంపల్లి గ్రామ సర్పంచ్ కొండే ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఫాగింగ్ మిషన్ ఏర్పాటు చేసి ప్రతి బజారు, ఇంటింటి కి తిరిగి వాకింగ్ చేయడం జరిగింది.దోమల నివారణ కోసం రోడ్లపైన నిలిచిన మురుగు నీరుపై బ్లీచింగ్ పౌడర్ కెమికల్ సంబంధిం చిన మందులను వదిలి దోమలను నివారించడంకోసం చేస్తున్నట్లు తెలిపారు. పులంగంపల్లి, కాయలవాండ్లపల్లి, బొగ్గిటివారి పల్లి, ఎర్రచెరువుపల్లి, వెంకటరెడ్డి పల్లి గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విష జ్వరాలు ప్రబలకుండా ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలని సాయంత్రం వేళ వేపాకుతో పొగ వేసుకోవాలని, రాత్రి సమయంలో దోమతెరలు వాడాలని ప్రజలకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛ కార్మికులు పాల్గొన్నారు.

# హెచ్ఎం గౌస్ లాజంకు సన్మానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కట్టుబడి ప్రధానోపాధ్యాయులు గౌస్ లాజమ్ ను ఆదివారం కొండకమర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ నాయక్ ఆధ్వ ర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భం గా ప్రధానోపా ధ్యాయులు మాట్లా డుతూ మా కాంప్లెక్స్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు రావడం సంతోషదాయకం అదేవిధంగా ఇదే (కొండకమర్ల ఉన్నత పాఠశాల)పాఠశాలలో చదువుకొని ఉత్తమ ఉపాధ్యాయుడు ఎంపిక కావడం మా అందరికీ గర్వకారణం అని తెలిపారు. కొండకమర్ల పాఠశా ల1998 పూర్వ విద్యార్థులు కూడా ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు హరికృష్ణ, సోమశేఖర్ నాయక్, వెంకట చలమయ్య , భాస్కర్ రెడ్డి తదితరులు, పూర్వ విద్యార్థులు షబ్బీర్ అహ్మద్, కుళ్ళాయి రెడ్డి, వెంకటేష్ ,హబీబుల్లా,రవి తదితరులు పాల్గొన్నారు.

### బెరాకా వృద్ధ, అనాథాశ్రమంలో

# ఉచిత వైద్య శిబిరం



**మందులు అందించిన డాక్టర్ గఫూర్, బేరాకజి అనాథ ఆశ్రమంలో ఉచిత వైద్యం, మందులపంపిణీ**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని డా కెయస్ ఆర్ గఫూర్ హాస్పిటల్స్ డా అబ్దుల్ రజాక్ గఫూర్, సహకారాలతో అనాథ లకు వైద్యసేవలు అందించి ఉచితముగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరానికి రోజ్ హెల్త్ వైస్ ప్రెసిడెంట్, సామాజిక కార్యకర్త అయిన నాళం వెంకట సుబ్రహ్మణ్యం రాజమండ్రి, డా.గఫూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, సుమారు 80 మంది అనాథులకు, మతిస్థిమితం లేని అనాథులకు వైద్య సేవలు అందించి మందులను ఉచితముగా పంపణి చేశారు డా గఫూర్ మాట్లాడుతు వీరు తమపిల్లలకి పెంచి, పెద్దసేసి, విద్యా బుద్ధులు నేర్పించి పెళ్లిండ్లు చేసి వారికి ఈ విధముగా అనాథులుగా మార్చి బజారులులో వదిలేసి మరియు అనాథ ఆశ్రమంలో వదిలి వేయటం చాల దురదృష్టముఅని తెలిపారు, సుబ్రహ్మణ్యం మాట్లాడుతు అన్నీమతాలు చెపుతున్నాయి. తల్లిదండ్రుల కాళ్ళ క్రింద స్వర్గం ఉంది అని చెబుతున్నాయి. అటువంటి వారిని ఈ విధముగా ఆనాదాశ్రమ పాలు చేయడం చాలా భాధకారం అని తెలిపారు. ఈ అనాథులకు ఆశ్రయము కల్పించే బేరాక అనాథాశ్రయ నిర్వాహకుల శ్రీరాములు గారు వారి ధర్మపత్ని ప్రామిలమ్మ వారి కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండ ఈ అనాథ ఆశ్రమం వారికి వెల్లవేళ అందుబాటులో వుంటు వారికి కావలసిన మందులు వైద్యం అందిస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో డా మమతశ్రీ సిస్టర్స్ నవ్య మమత , ఆశ్రయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఇంద్రావతి రహదారికి మరమ్మతు పనులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ నిర్మాణ పనుల గుత్తేదారు బృందం ఇంద్రావతి ప్రధాన రహదారికి మరమ్మత్తు పనులు చేపట్టినట్లు గ్రామ మాజీ సర్పంచులు ఎర్రగుంట్ల వెంకటేశులు, బి. ఓబులేసు, తెదేపా నాయకులు బి సుధాకర్ తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఉరవకొండ పట్టణ శివారు జాతీయ ప్రధాన రహదారి నుంచి ఇంద్రావతి గ్రామానికి వెళ్లే రహదారి ఎంతో కాలంగా గుంతలు పడి వాహన రాకపోకులకు ఇబ్బందిగా ఉండేదని గుర్తు చేశారు. సమస్యను ఆర్థిక మంత్రి కేశవ దృష్టికి తీసుకుపోగా వారి ఆదేశాల మేరకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ నిర్మాణ పనుల గుత్తేదారు బృందం రహదారి మరమ్మత్తు పనులకు ముందుకు రావడం హర్షనీయమన్నారు. దీంతో ఇంద్రావతి గ్రామస్తులు ఆర్థిక మంత్రి కేశవ్, పార్టీ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, రహదారి మరమ్మత్తు పనులకు తమ వంతు తోడ్పాటు అందించిన హంద్రీనీవా సుజల స్రవంతి గుత్తేదారు బృందానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## జి.ఎస్.టి తగ్గింపుతో పెరగనున్న కొనుగోలు సామర్థ్యం

**సామాన్యులకు కేంద్రం ఇచ్చిన విజయదశమి కానుక : సోమల ప్రకాష్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** విజయదశమి కానుకగా కేంద్ర ప్రభుత్వం వస్తూ, సేవలపై జివిస్టి స్లాబ్ తగ్గించడం వల న సామాన్యులపై ఆర్థిక భారం తగ్గి, దేశీయ కొనుగోలు సామర్థ్యం, దేశీయో త్పత్తి పెరుగుతుందని బిజెపి రాష్ట్ర అగ్రి కల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల్ ప్రకాష్ నాయుడు పేర్కొన్నారు. వస్తు, సేవల పన్నుల కారణంగా నిత్యవసర వస్తువులు, వివిధ వినియోగ పరికరాలు, సేవల ధరలు పెరిగి సాధారణ వ్యక్తులపై అదనపు ఆర్థిక భారం పడుతున్న విష యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, వారికి ఉపశమనం కల్పిం చేలా జివిస్టి స్లాబుల ను తగ్గించడం జరిగిం దన్నారు. తద్వారా ప్రజలలో కొనుగోలు సామర్థ్యం పెంచడం ద్వారా జాతీయ ఆదా యం పెరిగే అవకాశం ఉందన్నారు. జీఎస్టీ తగ్గించడం వలన వ్యవసాయ, సేవా రంగాలతోపాటు మధ్యతరగతి కుటుంబాలు, విద్యార్థులు వంటి విభిన్న వర్గాల వారికి ఆర్థిక ఉపశ మనం లభిస్తుందని తెలిపారు. సాధారణ బిస్కెట్ల నుండి అత్యం త విలువైన వాహనాలు, విలాస వస్తువులు, ఆధునిక సాంకేతిక పరికరాలు ధరలు తగ్గి సామాన్యునికి అందుబాటు లోకి వస్తాయన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన ప్రజల కు, కొనుగోలు దారులకు లభించే ఫలాలు తెలిసేలా ప్రతి దుకాణదారుడు తగ్గిన జివిస్టి వివరాలు దుకాణాల ఎదుట ప్రదర్శించాలని కోరారు. వీటిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేప ట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతా రామన్ కు సహకరి స్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవెంకటేష్, నాగభూషణ, నారాయణ స్వామి, వెంకట్రాముడు, చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలో విస్తరణ పరంగా పెరుగుతోందని, కందికుంట నారాయణమ్మ నగర్ సుమారు 700 కుటుంబాలు, 3000 వేల మంది జనాభా వున్నారు. కానీ కాలనీ లో మౌలిక వసతులైన రోడ్లు, మురికి నీటి కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా వర్షం పడితే రోడ్ల పై నడవడానికి కూడా వీలులేని దౌర్భాగ్య పరిస్థితిఅని సిపిఎం నాయకులు వాపోయారు. ఆ రోడ్డుపై బైకులు, ఆటోలు రావాలంటే యుద్ధం చేయాల్సిందనన్ని బురదరోడ్డులో ప్రయాణాలు చేయలేక చాలామంది కిందపడి కాళ్లు,చేతులు విరిగిన సంఘటనలు ఉన్నాయి. రోజు వందలాది మంది విద్యార్థులు స్కూలుకు వెళ్లేటప్పుడు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాలువలు లేకపోవడంతో మురికి నీళ్లు రోడ్ల మీదికి వస్తున్నడంతో దుర్వాసన, పందులు సంచారం చేస్తున్నా యి. మున్సిపల్ అధికారులు స్పందించి నారాయణమ్మ నగర్ లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, సిపిఎం కార్యదర్శి బత్తల సాంబశివ, నాగేశ్వర , దివాకర్ నాయక్, మోహన ,శ్రీనివాసులు, జహీర్, బాబ్జాన్ ,రమేష్ డిమాండ్ చేశారు.ం

## ఘనంగా గురజాడ వెంకట అప్పారావు 164వ జన్మ దినోత్సవ వేడుకలు

**నివాళులర్పించిన జన విజ్ఞాన వేదిక సభ్యులు ఉపాధ్యాయులు విశ్రాంత ఉద్యోగులు**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రముఖ రచయిత, తెలుగు భాషా సాహిత్యాన్ని సామాన్య ప్రజలకు అందజేసిన తెలుగు వైతాళికుడు, సంఘసంస్కర్త శ్రీ గురజాడ వెంకట అప్పారావు 164వ జన్మదినోత్సవ సందర్భంగా కళ్యాణదుర్గం విశ్రాంత ఉద్యోగుల భవనములో జన విజ్ఞాన వేదిక మరియు విశ్రాంత ఉద్యోగులు సంయుక్తంగా ఏర్పాటుచేసిన సమావేశము జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీ కె చిత్తప్ప అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. జెవివి జిల్లా అధ్యక్షులు చిత్తప్ప మరియు విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి తిప్పే స్వామి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందిన శాస్త్రీయ దృక్పథం లేకుండా నేటికీ మూఢనమ్మకాలను పాటిస్తున్నారని, బాల్యవివాహాలు, కన్యాశుల్కం లాంటి దురాచారాలను ప్రతిఘటించిన గురజాడ, అదేవిధంగా దేశభక్తిని ప్రేరేపింప చేసిన దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ సొంత లాభము కొంత మానుకు పొరుగువాడికి తోడు పడవోయ్ లాంటి దేశభక్తి గేయాలను సమాజానికి అందించారు. పుత్తడి బొమ్మ పూర్ణమ్మ గేయ గాధను రచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య చౌదరి, పాండురంగ, కృష్ణమూర్తి, విజయకుమార్. మరెన్నా, ఇస్మాయిల్, ఫక్రుద్దీన్, రాజన్న, భగవాన్ దాస్, గంగప్ప, నరసింహులు, వీరభద్రయ్య, సోమశేఖర్, నాగరాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ఘనంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు**



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం లో దసరా శరన్నవరాత్రి , ఉత్సవాలు జరుగుతాయి. ఆదివారం అమ్మవారి అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త పట్టా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఒక్కో రోజు ఒక అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారు. శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకోవాలని ధర్మకర్త తెలియజేశారు. మొదటి రోజు 22న త్రిశూలం అలంకరణలో 23న తామర పువ్వు ఆసనం, శంకు చక్ర కమల వరద హస్తాలు,24న అన్నపూర్ణేశ్వరి, 25న శ్రీ లలిత త్రిపుర సుందరి,26 స్కంద మాత, 27న మహాలక్ష్మి, 28 న దుర్గాదేవి, 29న మహిషాసుర మర్దిని, 30 న రాజరాజేశ్వరి దేవీ, అక్టోబర్ 1 విజయదశమి మహా సింహాసనం భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 27వేలు ఆర్థిక సాయం



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన మంజు అనే వ్యక్తి కొంతకాలంగా కిడ్నీ రెండు చెడిపోయి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకొని ఆదివారం అమడగూరు యూత్ అసోసియేషన్ స్పందించి రూ.27 వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. మంజు తోపాటు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి తక్షణ సాయం కింద రూ.2వేలు నగదు అందించినట్లు పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు మిగతా నగదు రూ : 25000 నేరుగా హాస్పిటల్ బిల్లును సోమవారం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. మానవతా దృక్పథం తో స్పందించి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్క దాత కి అమడగూరు యూత్ అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు సహాయం అందించిన దాతలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై కౌన్సెలింగ్




**తనకల్లు, మేజర్ న్యూస్ :** మహిళలు, బాలికలపై లైంగిక నేరాలకు పాల్ప డిన వ్యక్తులకు ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపి మాట్లాడుతూ సమాజంలో గౌరవ మైన జీవనం సాగించాలంటే నేరాల నుండి దూరంగా ఉండాలన్నారు. ఫోక్సో చట్టం, భార తీయ శిక్షాస్మృతి నిబంధనలను వివ రించిన ఆయన, మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు, చేసినా కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. ఇలాంటి నేరాలు వ్యక్తిగత జీవితం, కుటుంబ గౌరవం, సమాజంపై కలిగించే ప్రతికూల ప్రభావము ఉంటుం దన్నారు. మహిళల భద్రత, చిన్నారుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ని కలిసిన పల్లె



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు తీసుకున్న ఎస్.సతీష్ కుమార్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన సతీష్ కుమార్ కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. సత్యసాయి పుట్టపర్తి జిల్లా ప్రశాంతతకు మారుపేరనీ ఈ జిల్లాకు ఎస్పీగా రావడం ఎంతో గర్వకారణమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తగిన పాత్ర పోషించాలని అందుకు మా తరపున స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ మంత్రి తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాలను సత్యసాయి ట్రస్ట్ సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మంత్రులు , ఎమ్మెల్యేలు ,ప్రజల సహకారంతో బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించేలా పోలీస్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. మాజీ మంత్రి వెంట టిడిపి నాయకులు మల్లి రెడ్డి ,గంగాధర్ ,సలాం ఖాన్, హరి , సోము ,శివారెడ్డి ,టీడీపీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గురజాడ అప్పారావు

## 164వ జయంతి వేడుకలు

మడకశిర యూటీఫ్.



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల లో ఆదివారం యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. మాలింగప్ప,.జోగప్ప ఆధ్వర్యంలో వారు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాలులు అర్పించారు.. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా యుటిఎఫ్ అ ధ్యక్షులు కే. భూతన్న గుడిబండ అధ్యక్షులు మూడ్లగిరియప్ప మాట్లాడుతూ, తెలుగు భాష ను గ్రాంథిక భాష అనే సంకెళ్ల చెరో నుంచి వ్యవహారిక భాష గా సామాన్యుని చెంతకు చేర్చిన యుగపురుషుడు గురజాడ అప్పారావు అని వారు తెలిపారు. అభ్యుదయ కవితా భాగస్వామిగా, మహాకవిగా తన సాహితీ ఒర నుంచి సృష్టించబడిన" కన్యాశుల్కా నాటకం" "దేశమును ప్రేమించుమన్నా గేయం" "పుత్తడి బొమ్మ పూర్ణమ్మ" వంటి కవితల ద్వారా సాంఘిక దురాచారాలైన బాల్యవివాహాలు మూఢనమ్మకాలను తన కలాన్ని ఖడ్గంగా చేసుకొని చీల్చి చెండాడిన ఉద్యమకారుడు గురజాడ అని కొనియాడారు.."మనిషి చేసిన రాయి రప్పకు మహిమగలదని మొక్కు సాగుతూ మనుషులంటే రాయిరప్పలకన్న హీనమా అని సమాజాన్ని ప్రశ్నించిన గొప్ప సంఘసంస్కర్త అంటూ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కదురన్న, రవీంద్ర, ఎల్లప్ప, దేవరాజు, రామంజి, నంజప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ సేవలు కొనసాగుతాయి

- కేంద్రంతో చర్చలు జరుగుతున్నాయి.
- ఇది సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి
- పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపింది ఆర్డీటీ నే
- మానవత్వానికి చిరునామా ఫాదర్ ఫెర్రర్ కుటుంబం
- ఆర్డీటీ డైరెక్టర్ మ్యాంచో ఫెర్రర్ తో బేటి సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హామీ



ఆత్మకూరు మేజర్ న్యూస్ : రాయలసీమ కరువు ప్రాంతాల్లో ఒకటైన అనంతపురం జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పేద వర్గాల కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్ డి టి ఒక సంస్థ కాదు. లక్షలాది పేదల బతుకుల్లో వెలుగు నింపిన ఆశా కిరణం. ఆర్డీటీ వంటి మానవతా సంస్థకు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చాయి. వాటిని శాశ్వతంగా పరిష్కరించి ఆర్డీటీ సేవలు యథావిధిగా నిరంతరాయంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటాం" అని విద్యా, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్డిటి సంస్థ డైరెక్టర్ మ్యాంచో ఫెర్రర్ కు భరోసా ఇచ్చారు. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ ఆదివారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీటీ సేవలకు కలిగిన అంతరాయం తదనంతర పరిణామాలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి అన్ని మార్గాలు చూస్తున్నామని, కేంద్రంతో ఇదివరకే సంప్రదించామని, ఆర్డీటీ సేవలు కొనసాగించేందుకు, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి నారా లోకేష్ ఆర్డిటి సంస్థ అధినేత మ్యాంచో ఫెర్రర్ కు హామీ ఇచ్చారు.

### గంగలకుంట గ్రామంలో

## వెలగని వీధిలైట్లు

నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు పాలకులు



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రం రాప్తాడు పంచాయతీలో ఉన్న గంగలకుంట గ్రామంలో గత కొన్ని రోజులుగా వీధిలైట్లు వెలగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు .గత కొన్ని రోజులుగా పంచాయతీ అధికారులకు, పాలకులకు గ్రామంలో వీధినట్లు వెలగడం లేదని చెబుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## అంధకారంలో పారిశ్రామికవాడ



హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండలం తూముకుంట పారిశ్రామిక వాడలో గత ఐదు నెలలుగా వీధిలైట్లు వెలగడం లేదు. ఇటీవల తరచూ ప్రమాదాలు దోపిడీలు దొంగతనాలు పెరిగిపోయాయి. అంతేకా కుండా ఇటీవల కాలంలో పారిశ్రామిక వాడ ఎస్బిఐ బ్యాంకు లో భారీ దోపిడీ జరిగింది. వీటిని దృష్టిలో పెట్టుకొని ఏపీఐఐసీ జడ్ఎం , స్థానిక పరిశ్రమల యాజమాన్య సంఘం వారు వెంటనే స్పందించి వీధిలైట్లు వేయాలని కార్మిక నాయకులు తదితరులు కోరుతున్నారు.

### ప్రజలను ప్రేమించడమే

## నిజమైన దేశభక్తి

జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డా. ఎం.గేయానంద్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మతాల పేరుతో సమాజంలోని ప్రజలను విడదీసే కంటే అందరిని సమంగా ప్రేమతో చూడడమే నిజమైన దేశభక్తి అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు.జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో మహాకవి గురజాడ అప్పారావు 164 వ జయంతి సందర్భంగా ఆదివారం గిల్డఫ్ సర్వీస్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశమంటే మట్టి కాదోయ్ దేశం అంటే మనుషులోయ్"అని గురుజాడ మనుషుల మధ్య మానవత్వం ఉండాలే తప్ప మతం కాదని వందేళ్ల క్రితమే తెలియజేశారని అన్నారు.ఆనాడు సమాజంలో ఉన్న అశాస్త్రీయ రుగ్మతలను తొలగించేందుకు,ప్రజలను చైతన్యవంతుల్ని చేసేందుకు తన రచనల ద్వారా విశేషంగా కృషిచేసిన నవయుగ వైతాళికుడు గురజాడ అని అలాంటి వ్యక్తి మన గడ్డపై జన్మించడం మనకు గర్వకారణమని అన్నారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21 గురజాడ అప్పారావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికం గా నిర్వహించాలని,విజయనగరంలో ఆయన నివసించిన గృహాన్ని ప్రభుత్వం పరిరక్షించి స్మారక కేంద్రంగా ప్రకటించి నిర్వహించాలని,విజయనగరంలో గురుజాడ అప్పారావు పేరుతో సాంస్కృతిక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ తీర్మానించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.నగర కార్యదర్శి సాకే తిరుపాల్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా జెవివి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ పి.ప్రసూన, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు,జిల్లా నాయకులు ఎస్.గాంగేనాయక్ డాక్టర్ కిషోర్ నగర అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, కోశాధికారి రామిరెడ్డి నాయకులు నాగరత్న, లలిత, రామకృష్ణ, శివచరణ్, నూర్ మొహమ్మద్, ముత్యాలన్న, రాజేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

### ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం

## చలో పార్లమెంట్ ముట్టడి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ పై కేంద్ర ప్రభుత్వం దిగిరాకపోతే త్వరలో చలో పార్లమెంట్ ముట్టడి చేస్తామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో కుంటిమద్ది ఓబులేసు మాట్లాడుతూ కరువు, పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజల పరిస్థితులను చలించిపోయి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్డిటి నెలకొల్పి.. విదేశాల నుంచి నిధులు తీసుకొచ్చిజిల్లాలో పేద ప్రజలకు విశేష సేవ అందించారని కొనియాడారు.ముఖ్యంగా ఆర్థిక ,విద్య, వైద్య వివిధ రంగాల అభివృద్ధి పథంలో నిలిపిన ఆర్డిటిని వెంటనే రెన్యువల్ చేయాలని లేని పక్షాన ఢిల్లీ పార్లమెంటు ను ముట్టడిస్తామని హెచ్చరించారు. అప్పటికి స్పందించకపోతే అధికారంలో ఉన్న బిజెపి, కూటమి నాయకులను పేదల కాలనీలలో తిరగనివ్వమని ఆయన హెచ్చరించారు.



## పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసరాలు అందజేత

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి చేతులమీదుగా పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. కళ్యాణదుర్గం మండలం ఎనుములపల్లి గ్రామానికి చెందిన త్రివేణి భర్త ప్రమాదవశాత్తు మరణించారు. ఆమెకు ముగ్గురు చిన్నారులు ఉన్నారు. వారి ఆర్థిక ఇబ్బందులను గమనించి నిర్మలమురళి వారికి ఆదివారం పుట్టినిల్లు ఆశ్రమంలో సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు ఎస్. హరినాథ్ రెడ్డి, సౌజన్య దంపతుల కుమార్తె ఎన్. ముని పల్లవి పుట్టినరోజు సందర్భంగా రెండు నెలలకు సరిపడా 34 రకాల నిత్యవసర వస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్ ను రూ.2 వేల నగదును అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కవిన్ ఆదిత్య, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ ఉద్యోగుల సమావేశం..

## విద్యాశాఖలోకి విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కేజీబీవీ ఉద్యోగులను వెంటనే విద్యాశాఖలోకి విలీనం చేసి రెగ్యులర్ చేయాలని ఉమ్మడి జిల్లా జేఏసీ అధ్యక్షుడు విజయ్ డిమాండ్ చేశారు. ఆదివారం అనంతపురం జిల్లా కేజీబీవి ఉద్యోగుల సమావేశం స్థానిక కొత్తూరు జూనియర్ కళాశాలలో ఉమ్మడి జిల్లా జేఏసీ అధ్యక్షుడు కె .విజయ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఏస్ ఏ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు ఎం బాలకాశి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కేజీబీవీ లలో పనిచేస్తున్న సిబ్బంది దాదాపుగా 14 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నారన్నారు. కేజీబీవీ లలో అతి పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థల కంటే మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా తీర్చిదిద్దుతున్నారు . కానీ కేజీబీవీ ఉద్యోగులకు మాత్రం సరైన ఉద్యోగ భద్రత లేదన్నారు. కేజీబీవీ ఉద్యోగులను రెగ్యులర్ చేసే లోపు ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లా జె ఏ సి అధ్యక్షులు కె .విజయ్ మాట్లాడుతూ.. కేజీబీవీ లో పనిచేస్తున్న సిబ్బందికి మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 24 ఇచ్చారని, ఈ జీవో అమలు చేయకుండా ప్రభుత్వాలు అన్యాయం చేస్తోందన్నారు. హైకోర్టు కూడా ఉద్యోగులకు మినిమం టైం అమలు చేయాలని తీర్పునిచ్చింది. కానీ నేటికి కూడా అమలు చేయలేదు కేజీబీవి ఉద్యోగులను వెంటనే విద్యాశాఖలోకి విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్స్ , గీత, రూప, లలిత, షబానా, సునీత, రమాదేవి,సి ఆర్ టి లు, అరుణ, సౌభాగ్యలత, పీజీటీలు, ఇంద్రజ, ఖాజాంబి తదితర కేజీబీవీ సిబ్బంది మరియు మనోహర్, దివాకర్ ఈశ్వర్ ,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేజీబీవి ఉద్యోగుల నూతన కమిటీని ప్రకటించారు



# ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ఎన్నికలు...

### రాష్ట్ర అధ్యక్షులుగా భవనారి వెంకటేష్ బాబు నాలుగో సారి ఎన్నిక..

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొప్పోలు సుధాకర్ రావు.. 15 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవ ఎన్నిక...

### ఆలపాటి విద్యాసాగర్ , డివి రమణల సమక్షంలో ప్రమాణ స్వీకారం

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికల అధికారిగా బి. జానకి ఏపీ ఎన్జీవో ప్రచార కార్యదర్శిని, సహాయ ఎన్నికల అధికారిగా పి .రమేష్ సెక్రటరీ పశ్చిమ కృష్ణ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ, రాష్ట్ర ఏపీ ఎన్జీజీవో ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. జగదీశ్వర్ రావు ఎన్నికల పరిశీలకులుగా నియమించారు. ఎన్నికల అధికారి జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం 21 సెప్టెంబర్ 25 న గాంధీ నగర్ లోని విజయవాడ ఎన్జీవో హెూం లో ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు నామినేషన్ల స్వీకరణ జరిగినది. తదుపరి పరిశీలన అనంతరం 15 పోస్టులకు 15 నామినేషన్లు మాత్రమే రావడంతో ఎన్నికల అధికారి జానకి షెడ్యూల్ ప్రకారం సాయంత్రం ఐదు గంటలకు ఫలితాలు ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులుగా భవనారి వెంకటేష్ బాబు (అనంతపురం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొప్పోలు సుధాకర్ రావు (ఒంగోలు,) రాష్ట్ర కోశాధికారిగా శ్రీ జిఎన్వి రత్నకుమార్ (విజయవాడ) రాష్ట్ర సహాధ్యక్షులుగా స్వామి నాయుడు (రాజమండ్రి,) ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే సందీప్(విజయవాడ), ఐదుగురు ఉపాధ్యక్షులు డి వాసుదేవరావు (గుంటూరు), కే గంగాధర్(కడప), ఎస్ఎండి రిజ్వాన్ (కర్నూల్), శ్రీమతి పి శ్వేత (ఏలూరు), ఆర్ వినోద్ కుమార్ (గుంటూరు) మరియు ఐదుగురు కార్యదర్శులుగా ఏం డేవిడ్ రాజు(గుంటూరు), కే రాజు (అనంతపురం), కే విజయ్ కుమార్(విజయనగరం), సంతోష్(చిత్తూర్), కే తాతారావు(విశాఖపట్నం) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎన్నికైన రాష్ట్ర సంఘ అభ్యర్థులచే ఎన్నికల అధికారి జానకి ప్రమాణ స్వీకారం చేయించారు. ధ్రువీకరణ పత్రాలను కూడా అందజేశారు.



ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి విద్యాసాగర్ డివి రమణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు భవనారీ వెంకటేష్ బాబు మాట్లాడుతూ.. విద్యాసాగర్ సారథ్యంలో వారి సహకారంతో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తామని తెలియజేశారు. గెజిటెడ్ హెూదా కలిగిన గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ అధికారులను సంఘంలోకి తీసుకురావడానికి సర్వీస్ అసోసియేషన్ గా సంఘాన్ని మార్పు చేస్తూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో తీర్మానం చేయబోతున్నామని తెలియజేశారు. విద్యాసాగర్ ప్రతి జిల్లా తాలూకాలను సందర్శిస్తూ అక్కడి ఉద్యోగుల సమస్యలను సావధానంగా వింటూ ప్రభుత్వంతో మాట్లాడుతూ పరిష్కరిస్తున్నారు. ఉద్యోగులకు దిశా నిర్దేశం చేస్తూ సంఘటితం చేస్తూ సంఘాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ మాట్లాడుతూ ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎంతో సమర్థవంతంగా పనిచేస్తుందని సంఘానికి అన్నివేళలా అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి విద్యాసాగర్ మాట్లాడుతూ.. ది కమర్షియల్ టాక్సెస్ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన భవనారి వెంకటేష్ బాబు , కొప్పోలు సుధాకర్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన టీం సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ జేఏసీ, ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. నాలుగో పర్యాయం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన భవనారి వెంకటేష్ బాబు గత 20 సంవత్సరాలుగా నాకు సుపరిచితుడని , కష్టపడి పని చేసే తత్వం గల నాయకుడని కొనియాడారు. ఏపీ జెఏసి కార్యక్రమాలలోనూ , ఏపీ ఎన్జీ జీవో కార్యక్రమాలలోను చురుగ్గా పాల్గొనే తత్వం గల నాయకుడని తెలిపారు వారి కోరిక మేరకు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఘనంగా జరుపుటకు మా వంతు సహకారం తప్పక ఉంటుంది , వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు సహకరిస్తానని ఉద్యోగులకు అండగా ఉంటానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోలు సుధాకర్ రావు ఏపీ ఎన్జీ జీవోల సహకారం మరువలేనిదని వారికి సర్వదా రుణపడి ఉంటామని వారి పిలుపు మేరకు పని చేస్తామని తెలియజేశారు. ఆలపాటి విద్యాసాగర్ డివి రమణ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు పేరుపేరునా పలకరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్డిటిని కాపాడుకోవడమే లక్ష్యంగా ఉద్యమాలు



## ఆర్డిటి పరిరక్షణ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో 56 సంవత్సరాలుగా పేదరిక నిర్మూలనే విశేష సేవలు అందించిన ఆర్డిటి సంస్థను కాపాడుకోవడమే ఏకైక లక్ష్యం, నినాదంతో ఉద్యమాలకు జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. ఆదివారం ఆర్డిటి పరిరక్షణకై అనంతపురం ప్రెస్-క్లబ్ లో జరిగిన ఆర్డీటి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం సాకే హరి అధ్యక్షతన నిర్వహించారు.ఆర్ డి టి పరిరక్షణ కమిటీ ఉద్యమ కార్యాచరణకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు హాజరయ్యారు. ఈ సమావేశంలో బిజెపి మినహాయించి అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,ఉద్యోగ,కార్మిక సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు, హాజరై ఆర్డిటి సంస్థను రక్షించుకోవడం కోసం తమ వైఖరిని వెల్లడించాయి. ఆర్డిటి పరిరక్షణ కమిటీ త్వరలో కేంద్ర కార్యాలయాల ముట్టడి, రైలు రోకో,జాతీయ రహదారుల దిగ్బంధం, జిల్లా బంద్,రాష్ట్ర బంద్,చలో ఢిల్లీ కార్యక్రమాల ఉద్యమ కార్యాచరణకు ముక్తకంఠంతో సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈనెల 23 నుంచి అంచలంచలుగా తలపెట్టిన అఖిలపక్ష ఉద్యమ కార్యాచరణ అమలు కోసం అన్ని రాజకీయ పార్టీలు రేపటిలోగా ఏవైనా చేర్పులు మార్పులు ఉంటే సరిచేసి అఖిలపక్ష కమిటీకి తెలిపారు. అయితే ఈ సమావేశానికి బిజెపి నుంచి ప్రతినిధి ఎవరు హాజరు కాలేదు. టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ అంశంపై కేంద్ర మంత్రులు, ఉమ్మడి జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రంలో అమిత్ షా దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం కూడా ఆర్డిటి చేసిన సేవలను గుర్తించి... ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయడానికి అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వానికి కొంత సమయం ఇచ్చి.. అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమాలు చేయాలని ఆయన సూచించారు. మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు పరిరక్షణ కమిటీ పోరాటానికి సంపూర్ణ మద్దతిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పిఎసి మెంబర్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీ తలారి రంగయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జనసేన పార్టీ నుండి చంద్రశేఖర్,సిపిఐ మల్లికార్జున,సిపిఎం బాల రంగయ్య,కాంగ్రెస్ సాకే శంకర్, ఇమామ్,బిఎస్పి గద్దల నాగభూషణం,సిపిఐ ఎంఎల్ వేమన.ఎమ్మార్పీఎస్ బీసీఆర్ దాస్, కె పి నారాయణస్వామి. కుంటిమద్ది ఓబులేసు.సామ్రాట్ మధు.అక్కులప్ప.జన విజ్ఞాన వేదిక డాక్టర్ గేయానంద్,ఐఎంఎం బాష. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక నుండి కేవీ రమణ,జి నారాయణ రెడ్డి, రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు రామచంద్ర,రెడ్స్ స్వచ్ఛంద సంస్థ నుండి భానుజా, ఏపీఎస్ఆర్టీసీ సంఘం నుండి ఆనందరాజు, పూసల సంఘం నుండి హనుమంతు,మాల మహానాడురామాంజనేయులున్యాయవాదుల సంఘం నుంచి బడా నారాయణరెడ్డి, నరసింహులు, చిన్న ఆంజనేయులు, గోవిందప్ప,నరేష్ తదితరులు పాల్గొన్నారు.